జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 298 విశాఖపట్నం ఆదివారం 25 జూన్2023 8 పేజీలు వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్ట్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# మత వైవిధ్యం చాలా ముఖ్యం

## ప్రధాని మోడీకి అమెరికా అధ్యక్షుడు బైడెన్ హితవు



వాషింగ్టన్ : మత వైవిధ్యం భారతదేశం, అమెరికాల ప్రాథమిక సూత్రమని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. చట్టం ముందు సమానత్వం, వాక్ స్వాతంత్ర్యం, ప్రజల్లో భిన్నత్వం రెండు దేశాల చరిత్రను నిర్ణయించే అంశాలని అన్నారు. ఈ అంశాలు వివిధ దశల్లో తీవ్ర సంక్షోభాలను తట్టుకుని నిలబడ్డాయని బైడెన్ చెప్పారు. అమెరికా పర్యటనలో భాగంగా అధికారిక విందు కోసం వైట్‌హౌస్‌కు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలుకుతూ ఆయన అన్న మాటలివి. మోడీతో చర్చల్లో భారతదేశంలో ప్రజాస్వామ్యం, మానవ హక్కుల ఉల్లంఘనను లేవనెత్తాలని 75 మంది డెమొక్రటిక్ ఎంపీలు బైడెన్‌కు లేఖ రాశారు. భారత్, అమెరికా కలిసి నిలబడితేనే 21వ శతాబ్దపు గమనాన్ని నిర్దేశించవచ్చని కూడా బైడెన్ అన్నారు. ఆరోగ్యం, వాతావరణ మార్పులు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం తదితర అనేక అంశాలపై ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయి. ఈ చర్చలు భారత్–అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని మోడీ అన్నారు. బైడెన్–మోడీ చర్చల అనంతరం రక్షణ, అంతరిక్షం, గ్రీన్ ఎనర్జీ, వినూత్న సాంకేతికతల్లో కలిసి పని చేయనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025లో చంద్రునిపైకి మానవులను పంపే అమెరికా ఆర్టెమిస్ మిషన్‌లో భారత్ భాగస్వామ్యంతో సహా ప్రకటనలు కూడా ఉంటాయి. అంతకుముందు జరిగిన చర్చల్లో అమెరికా చిప్‌ల తయారీ కంపెనీ మైక్రోన్ టెక్నాలజీని మోడీ భారత్‌కు ఆహ్వానించారు. మోడీ వైట్‌హౌస్‌కు రాగానే జో బైడెన్, ఆయన భార్య జిల్ విందు సిద్ధం చేశారు. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా హాజరయ్యారు. 400 మంది అతిథులు కూడా హాజరయ్యారు. భారతదేశ వైవిధ్యాన్ని గౌరవించే సంగీత ఉత్సవం కూడా నిర్వహించారు. బైడెన్, జిల్ 20వ శతాబ్దంలో తయారు చేసిన పురాతన కెమెరా, అమెరికన్ బుక్ గ్యాలీని మోడీకి బహూకరించారు.

**నిరసన బలంగా ఉంది**

భారతీయ అమెరికన్లలో నరేంద్ర మోడీ ప్రజాదరణ పడిపోయింది అంతర్జాతీయ శాంతి కోసం పనిచేస్తున్న అంతర్జాతీయ ఏజెన్సీ కార్నెగీ ఎండోమెంట్ నిర్వహించిన అధ్యయనంలో అమెరికాలోని 50 శాతం మంది భారతీయులు మాత్రమే మోడీకి మద్దతిస్తున్నారని తేలింది. కాశ్మీర్ స్వయంప్రతిపత్తిని తొలగించి, మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న మోడీని అమెరికా అధ్యక్షుడు విందుకు ఆహ్వానించి, కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో మాట్లాడే అవకాశం ఇవ్వడం బాధాకరమని ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్ అధికారి అజిత్ సాహి అన్నారు. యుఎస్‌లో పెరిగిన కళాశాలల్లో చదువుకున్న యువత మోడీ రాజకీయాలకు దూరంగా ఉన్నారని ఆయన అన్నారు. మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ కౌన్సిల్ ఆన్ అమెరికన్ ఇస్లామిక్ రిలేషన్స్ వీడియో సందేశాన్ని విడుదల చేసింది.

# రాత్రిపూట బాదుడే..!

## కేంద్రం కొత్త విద్యుత్ నిబంధనలు




న్యూఢిల్లీ : రాత్రిపూట విద్యుత్ వినియోగంపై భారం మోపాలని కేంద్రం నిర్ణయించింది. త్వరలో కొత్త విద్యుత్ ఛార్జీలు అమలులోకి రానున్నాయి. దీని ప్రకారం పగటిపూట విద్యుత్ ఛార్జీలు 20 శాతం వరకు తగ్గనున్నాయి. డిమాండ్ ఎక్కువగా ఉండే రాత్రి వేళలల్లోల విద్యుత్ ఛార్జీలు సాధారణం కంటే 10 నుంచి 20 శాతం మేర పెంచనున్నారు. దీనికి సంబంధించిన కొత్త విద్యుత్ నియమాలను కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ శుక్రవారం ప్రకటించింది. 2024 ఏప్రిల్ నుంచి వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు ఈ విధానం తొలుత అమలులోకి వస్తుందని తెలిపింది. వ్యవసాయ రంగం మినహా, మిగతా అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులకు 2025 ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధన వర్తింపజేయనున్నట్లు వెల్లడించింది. యూజర్లు ఏ సమయంలో ఎంత విద్యుత్ ఉపయోగించారనేది స్మార్ట్ మీటర్ల ఆధారంగా గుర్తిస్తామని పేర్కొంది.

# ఏపీలో సబ్ డిస్ట్రిక్ట్‌లు



అమరావతి: ఏపీలో రిజిస్ట్రేషన్లు వేగంగా చేపట్టేలా సబ్ డిస్ట్రిక్ట్‌లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. పాలనా, పౌరసేవలు అందించడంలో భాగంగా సబ్ డిస్ట్రిక్ట్‌లు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ఏపీలో కొన్నిజిల్లాల్లో సబ్ డిస్ట్రిక్ట్‌లు ఏర్పాటు చేస్తూ అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. అనకాపల్లి, చిత్తూరు, కృష్ణా, పార్వతీపురం, నెల్లూరు, శ్రీకాకుళం, తిరుపతి, విజయనగరం, కడప, కోనసీమ, ఏలూరు, కర్నూలు, తూర్పుగోదావరి జిల్లాల్లో సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటు చేయనున్నారు. కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌లలో జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. నోటిఫికేషన్ తక్షణమే అమల్లోకి వస్తుందని సీఎస్ జవహర్‌రెడ్డి ప్రకటించారు. రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని సెక్షన్ 5 ప్రకారం ఈ కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న గ్రామాలు ఇక నుంచి కొత్త సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోకి రానున్నాయి. అలాగే రిజిస్ట్రేషన్ సేవల కోసం గ్రామ సచివాలయాల పరిధిని కూడా ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లో పేర్కొంది.

# మణిపూర్‌లో ఆగని హింస

## మంత్రి గోడౌన్‌కు నిప్పంటించిన ఆందోళనకారులు



ఇంఫాల్ : ఇరు వర్గాల ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మే 3 నుంచి భగ్గుమంటూనే ఉంది. కుకీ వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలతో నెలకొన్న ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఇంఫాల్ తూర్పు జిల్లాల్లోని చింగరేల్‌లో మణిపూర్ మంత్రి ఎల్ సుసింద్రో ప్రైవేట్ గోడౌన్‌కు కొందరు నిప్పంటించారు. శుక్రవారం రాత్రి ఆందోళనకారులు ఈ గోడౌన్‌కు నిప్పంటించడంతో ఇది పూర్తిగా దగ్ధమైందని పోలీసులు తెలిపారు. ఇదే జిల్లాలోని ఖురై ప్రాంతంలో మణిపూర్ ఆహార శాఖ మంత్రి నివాసానికి కొందరు నిప్పంఇంచే ప్రయత్నం చేశారు. (మిగతా 5లో..)

# జనసేనదే గాజు గ్లాస్..

**ప్రకటించిన ఎన్నికల సంఘం..**




ఢిల్లీ: జనసైనికులకు అద్దిరిపోయే శుభవార్తను చెప్పింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్. ఏపీలోని స్థానిక సంస్థల ఎలెక్షన్లకు జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తునే కొనసాగిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసింది. ఇంకా జనసేన పార్టీని రిజర్వ్‌డ్ సింబల్ కలిగిన పార్టీల జాబితాలోనే పొందుపరిచింది. దీనిపై స్పందించిన జనసేన పార్టీ "గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేయడం హర్షణీయం. జనసేన పార్టీ ఎన్నికల గుర్తు 'గాజు గ్లాసు'. రానున్న ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేద్దాం– జనసేన ప్రభుత్వాన్ని తీసుకువద్దాం" అంటూ ట్వీట్ చేసింది.

## అధికారంలోకి రాగానే ఒక్క నిమిషంలో..

# లా అండ్ ఆర్డర్ సిట్ రైట్ చేస్తాం..



నెల్లూరు: టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జిల్లాలో కొనసాగుతోంది. ప్రస్తుతం సూళ్ళూరుపేట నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న లోకేష్ వజ్జావారిపాలెం క్యాంపు సైటులో చర్చి ఫాస్టర్లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. 2014లో రాష్ట్ర విభజన ఏపీ ప్రజల కోరికకాదని... కట్టుబట్టలతో బయటకి గెంటేశారని అన్నారు. కులమతాలకు అతీతంగా చంద్రబాబు పాలన సాగించారని తెలిపారు. రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌తో పాలన మొదలైనా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పరిపాలించారని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వంలో చర్చిలపైనా దాడులు జరిగాయన్నారు. పెళ్లికానుక, పండుగ కానుకలు ఎత్తేశారని మండిపడ్డారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. అందరూ కలిసి పనిచేస్తేనే రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. గతంలో తాము చేసిన కార్యక్రమాలు ప్రజలకు చెప్పుకోలేకపోయామని.. అందుకే ఓడిపోయామన్నారు. టీడీపీ హయాంలో అనేక స్కీమ్‌లు తెచ్చామని.. ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్య ఎత్తేశారని... పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదని లోకేష్ అన్నారు. జగన్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీని పక్కదారి పట్టించిందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుబాటులోకి తెస్తామన్నారు. ఫాస్టర్లు అందరికీ బటన్ నొక్కితే ఐడీకార్డులు వచ్చేలా చూస్తామన్నారు. ఫాస్టర్లకి గౌరవవేతనం అందిస్తామని హామీ ఇచ్చారు.

(మిగతా 5లో..)

మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ప్రతి కుటుంబానికి మేలు చేసే కార్యక్రమం " జగనన్న సురక్ష "**
**నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 24. (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి కుటుంబానికి మేలు చేసే కార్యక్రమం జగనన్న సురక్ష కార్యక్రమం అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నరసరావుపేట లోని ప్రకాష్ నగర్ లో టౌన్ హాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో



నెల రోజుల పాటు నిర్వహించే "జగనన్న సురక్ష" అవగాహనా సదస్సు నిర్వహించిన. ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల రోజు కార్యక్రమంలో వార్డులో వచ్చి సమస్యపై మీ దగ్గరికి వస్తే వారికి ఇబ్బంది పెట్టకుండా వారికి కావలసిన సంక్షేమ పథకాలను పూర్తి చేయాలని అన్నారు. కుల మతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందే విధంగా మీరందరూ పనిచేయాలని అన్నారు క్యాస్ట్ సర్టిఫికెట్ ఇన్కమ్ సర్టిఫికెట్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ డెత్ సర్టిఫికెట్ జనన సర్టిఫికెట్ ఆస్తులు పంపకాల సర్టిఫికెట్ కొన్ని సమస్యలపై ప్రజలు ఇబ్బంది పడ్డారని అలాంటి లేకుండా ప్రతి గడపకు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది గ్రూపులుగా వెళ్లి ప్రతి గడపకు వెళ్లాలని వారి సమస్యలు తెలుసుకోవాలని అన్నారు ఇన్చార్జీలు కూడా వారితో పాటు వెళ్లి ఆ సమస్యను తెలుసుకొని వారం రోజుల్లోపు పరిష్కరించాలని అన్నారు ప్రతి వారం సచివాలయంలో మీటింగ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు వాలంటీర్లు పట్టణంలో 489 ఉన్నారని ప్రతి వాలంటరీ ఈ నెల రోజు కార్యక్రమంలో విజయవంతం అయ్యేంతవరకు పనిచేయాలని అన్నారు. ఎవరైనా ఏ సమస్య మీద మీ దగ్గరికి వచ్చిన ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, వార్డు ఇన్చార్జ్ మరియు వార్డు సెక్రటరీలకు మరియు వాలంటీర్లకు . ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయోలా విజయవాడ ఇంటర్ తరగతుల ప్రారంభం






విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : 2023-2024 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ తరగతులను ఆంధ్రా లయోలా కళాశాలలో అధికారికంగా ప్రారంభించారు. ఫాదర్ దేవయ్య ఆడిటోరియం లో జరిగిన ఈ కార్యక్రమంలో 654 మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లయోలా సంస్థల చరిత్ర పై డాక్టర్ జి సహాయ భాస్కరన్ ప్రదర్శనతో కార్యక్రమం ప్రారంభమైంది. 90 దేశాల్లో సొసైటీ ఆఫ్ జీసస్ ఆధ్వర్యంలో లయోలా సంస్థలు ఉన్నాయని ఆయన చెప్పారు. ముఖ్య అతిథిగా సీసీఈ మేనేజింగ్ డైరెక్టర్ కె. శ్రీధర్ పాల్గొన్నారు. విద్యార్థులు జీవితంలో గొప్ప లక్ష్యాలను పెట్టుకోవాలని, లక్ష్యసాధనకు ఉత్సాహంతో కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ క్యాంపస్‌లోని ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ మరియు గేమ్స్ వంటి అనేక సౌకర్యాలను ఉపయోగించుకుని అందరూ పూర్తి అభివృద్ధిని సాధించాలని విద్యార్థులకు సూచించారు. రెక్టార్ ఫా. బాలశౌరి, వైస్ ప్రిన్సిపల్స్ ఫా.రాజు, శ్రీ కృష్ణ ప్రసాద్, డాక్టర్ విజయ కుమార్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి మంచి జరగాలి: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్

కంచికచర్ల జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధిఅర్హత ఉన్న ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి సంక్షేమ పథకాలను అందించాలని ఎమ్మెల్సీ మొండి తోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు స్థానిక మండల ప రిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం నిర్వహిం చిన జగనన్న సురక్షిత కార్యక్రమం పై వాలంటీర్లకు స చివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో ము ఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆశయాలు అను గుణంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్నివిజయవంతం చేయాలన్నారు అర్హులైన ఏ ఒక్కరు ప్రభుత్వ సేవలు అందలేదని లబ్ధి పొందలేదని చెప్పే అవకాశం ఉండకుండా చూసుకోవాలని సూచించారు అలాగే పట్నం లో మూడు సచివాలయాల వద్ద జులై 13 15 18 వ తేదీల్లో నిర్వహించే జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపు లు ఏర్పాట్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల. సునీత, ఉపసర్పంచ్ వేమా. సురేష్ బాబు, జడ్పిటిసి సభ్యు రాలు వేల్పుల. ప్రశాంతి, ఎంపీడీఓ స్థానిక అవార్డు స భ్యులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు తద నంతరం ఎమ్మెల్సీ మొండితోక కరుణ్ కుమార్ ను ప్ర జా ప్రతినిధులు సత్కరించారు



# అబ్దుల్ కలాం స్కాలర్షిప్ కొనసాగించాలి



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 24: బాపట్ల పట్టణంలోని తవ్వకాలవ వద్ద గల అబ్దుల్ కలాం విగ్రహం వద్ద బాపట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దేవరాజు, బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలవమాలలు వేసి గురువారం సమావేశంలో మాట్లాడుతూ దశాబ్ద కాలంగా విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహకాలు ఇచ్చి మెరిట్ స్కాలర్షిప్ అబ్దుల్ కలాం పేరు మీదుగా ఉన్న పథకాన్ని జగనన్న ఆణిముత్యాలుగా మార్చడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నామని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ పురస్కారాలకు మౌలానా ఆజాద్ పేరు మార్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్లో అబ్దుల్ కలాం పేరు మార్చడం బిజెపి ప్రభుత్వంతో లోపాయిగారి ఒప్పందంతోనే జరిగిందని భావం ప్రజల్లో కలిగిందని ఇప్పటికైనా అబ్దుల్ కలాం పేరును కొనసాగించాలని, మహనీయులను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ట లాజర్, ఎస్వీఆర్ కుమార్, బక్క రోశయ్య, దండు రేణుక, నళిని, చరణ్ మయి, శాంతి, శీలం సాగర్, ముత్తయ్య, రషీద్, డి రాజు, రవి, హన్ను పాల్గొన్నారు .

# వారాహి యాత్రను విజయవంతం చేయాలి: బొమ్మిడి నాయకర్



నరసాపురం, జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా తూర్పుగోదావరి జిల్లా అన్నవరం నుండి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర విజయవంతంగా కొనసాగుతుందని ఈ వారాహి యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అడుగడుగునా లక్షల సంఖ్యలో ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి పవన్ కళ్యాణ్ కు సంఘీభావం తెలుపుతున్నారని జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ తెలిపారు. స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వారాహి యాత్రను ముగించుకొని ఈనెల 25 ఆదివారం చించినాడ వద్ద మన జిల్లాలో ప్రవేశిస్తారని ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రజలు లక్షల సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలకనున్నామని తెలిపారు. 26 వ తేదీ సోమవారం నరసాపురంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం అనంతరం నియోజకవర్గ ప్రముఖులు, మేధావులతో చిరకాలంగా నియోజకవర్గంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలపై పవన్ కళ్యాణ్ చర్చిస్తారని అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభలో పాల్గొని నియోజకవర్గ సమస్యలపై ఆయన మాట్లాడతారని నాయకర్ తెలిపారు. నరసాపురంలో జరగనున్న వారాహి యాత్ర, భారీ బహిరంగ సభకు నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని బొమ్మిడి నాయకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో ఉన్న చిన్నారులకు నోట్ బుక్స్ బెడ్ షీట్లు పెన్సిలు పెన్నులు అందజేసిన సత్తనపల్లి డిప్యూటీ డిఈవో వెంకటేశ్వరరావు



సత్తెనపల్లి ప్రజాపాలన :ఆశ్రమంలో ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులు లేని లోటు ఆశ్రమ చైర్మన్ గరికపాటి శంకర్రావు తీర్చడం అభినందనీయమని సత్తనపల్లి డిప్యూటీ %ఎవశీ%. వి వెంకటేశ్వరరావు అన్నారు దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రాజుపాలెం మండలం కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న అనాధ బాలర ఆశ్రమాన్ని సందర్శించి వసతులు పరిశీలించి వసతి పొందుతున్న వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అనంతరం కాకుమాను చంద్రమౌళి 4000/రూ విలువ చేసే నోట్ బుక్స్ దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ గరికపాటి శంకర్రావు సహకారంతో జామెంట్రీ బాక్సులు పెన్నులు పెన్సిల్లు బెడ్ షీట్లను ఆయన చేతుల మీదగా ఆశ్రమంలోని చిన్నారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ లేకపోయినా చదివే గొప్ప ఆస్తిగా భావించి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం కోసం పాటుపడాలని ఒక కుటుంబాన్ని పోషించలేని ఈ పరిస్థితుల్లో 30 మంది చిన్నారులను చేరదీసి వారికి ఎలాంటి లోటు లేకుండా చూడడం చాలా గొప్ప విషయం అని ప్రతి మనిషి పుట్టుకతో ఏమి తీసుకొని రామని పోయేటప్పుడు కూడా ఏమి తీసుకెళ్లమని దాతృత్వం కలిగిన దాతలు ఆదుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాకుమాను చంద్రమౌళి కాకుమాను రామకృష్ణ ఆశ్రమ కోశాధికారి గరికపాటి విజయలక్ష్మి ఆశ్రమ సూపర్వైజర్ ఎస్ కే వలియాబి ఆశ్రమ చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ రైతులకు శుభవార్త!

**పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమలుకుమారి**




పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 24 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రకృతి వ్యవసాయం విధానంలో పంటలను సాగు చేస్తున్న ఎస్సీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తుందని పలనాడు జిల్లా ప్రాజెక్టను మేనేజర్ కే. అమలుకుమారి అన్నారు. శనివారం జిల్లా కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ రైతులకు ప్రభుత్వం 30 రకాల విత్తనాలు పి యం డి యస్ కిట్స్, లింగాకర్షణ బుట్టలు, పసుపు, నీలం, తెలుపు, జిగురు అట్టలు, టర్పా లినులు, డ్రమ్స్, కిచెన్ గార్డెన్ కిట్స్, పిఎండిఎస్ కిట్స్, ఎస్ టు ఎస్ కిడ్స్ కొరకు ఇవ్వనట్లు తెలిపారు. ముఖ్యంగా షెడ్యూల్ కులాలకు చెందిన రైతు అయి ఉండాలి . ఆ రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఉండాలి. సొంత పొలం కలిగి ఉండాలి. కౌలు రైతు కార్డు ఉండాలి. ఈ అర్హత కలిగిన రైతులను ప్రతి ఒక్క యూనిట్ లో ఎంపిక చేసినట్లయితే వారితో ప్రకృతి వ్యవసాయం చేయిస్తే దిగుబడితో పాటు ఆదాయం కూడా పొందవచ్చని పల్నాడు జిల్లాలోని4980 ఎస్సీ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అడిషనల్ డిపిఎం ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయటం వలన ప్రకృతి పర్యావరణాన్ని కాపాడిన వారవుతారని అంతేకాకుండా రైతులు ఆర్థికంగా బలపడతారని, ఖరీఫ్ ముందుగా మిరప వరి పంట పొలాల్లో 31 రకాల విత్తనాలను రైతులు వారి పొలంలో చల్లించే విధంగా ప్రతి ఒక్క సిబ్బంది పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏలు సౌజన్య లక్ష్మి, మేరీ, సంధ్య, నందకుమార్, సైదయ్య, అప్పలరాజు, భవాని రాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

## లక్ష్యాలు నిర్దేశించుకుని జీవితంలో స్థిరపడాలి

## రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు

## జాబ్ మేళా కు 415 మంది హాజరు

## మొదటి విడతగా 106 మంది ఉద్యోగాలకు ఎంపిక

## పల్నాడు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంజీవరావు




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: నిరుద్యోగ యువత వచ్చిన ప్రతి చిన్న అవకాశము వినియోగించుకుని, లినైపుణ్యాలను మెరుగు పరచుకుని, లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్న శిఖరాలకు చేరుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం పట్టణంలో ప్రగతి డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ సంస్థ సౌజన్యంతో జరిగిన జాబ్ మేళాను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ మేళా ద్వారా చిన్న ఉద్యోగములోనైనా చేరి ఉపాధి పొందుతూ మెరుగైన అవకాశాల కోసం కృషి చేయాలని సూచించారు. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని వివరించారు. ఈ మెగా జాబ్ మేళా కు 415 మంది హాజరు కాగా అందులో 106 మంది ఉద్యోగాలకు ఏంపిక కాగా 93 మంది తదుపరి విడతకు ఎంపిక అయ్యారని తెలియజేసినారు. జాబ్ మేళాలో మునిసిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజ నారాయణ , పిడి డిఆర్ డిఏ. బి. బాలు నాయక్ , , స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ , మునిసిపల్ కమిషనర్ షమ్మీ, ప్రగతి విద్యా సంస్థల ఛైర్మన్ మక్కెన అచ్చయ్య , ఎంపిడిఒ సత్యనారాయణ , తహసిల్దార్ సురేష్ , విద్యా సంస్థల డైరెక్టర్ గంగవరపు అనూష , ఈ కార్యక్రమము లో మొత్తం 17 కంపెనీల అధికారులు పాల్గొన్నారు. వల్లభ మిల్క్ డైరీ ప్రొడెక్ట్స్ , గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, ఫిన్ కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ , ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్సే హెచ్ఐర్ ప్రతినిధులు, మాస్టర్ మైండ్స్, హెటిరో డ్రగ్స్, మహేంద్ర అండ్ మహేంద్ర, అపోలో మరియు ఫిలిప్ కార్ట్ సంస్థ అధికారులు పాల్గొన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏడిఎన్ఇ ఈ వి. సి. హెచ్. రామాంజినేయులు, పల్నాడు జిల్లా ప్లేసెమెంట్ ఎగ్జిక్యూటివ్ యం. రవీంద్ర నాయక్, కోఆర్డినేటర్స్ యం. వీరాంజినేయులు, రామకృష్ణ రెడ్డి, జానీ బాషా, శీకాంత్ మరియు మానికంఠ గోపాల్ పాల్గొన్నారు.

# వృద్ధుడిని కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన జనసేన అర్కె

గుడివాడ : గత 3రోజుల క్రితం ఆచూకీ తెలియని వృద్ధుడిని నిరాశ్రుల అశ్రమంలో చేర్పించిన వృద్ధుడిని శనివారం కుటుంబ సభ్యుల దగ్గరికి చేర్చిన జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) పలువురు అభినందించారు. 3రోజుల క్రితం స్థానిక రైల్వే స్టేషన్‌రోడ్‌లో ఆచూకీ తెలియని పెద్దయిన రోడ్డుమీద ఉండడంతో అక్కడ ఉన్న స్థానికులు జనసేన నాయకుడు ఆర్కె ఆశ్రమం తీసుకుని వెళ్లి కుటుంబ సభ్యులు స్థానిక 17 వార్డులో ఉంటున్న వారి కుమార్తెకు ఆ వృద్ధుడిని అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆర్కె మాట్లాడుతూ ఈ పెద్దాయన ఆచూకీ కోసం తానతో పాటు కృషి చేసిన పత్రిక, ఎలక్ట్రనిక్ మీడియకు కృతజ్ఞతలు తెలిపారు.



## బాపట్ల జిల్లా కేంద్రం అమర్నాథ్ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 24: విద్యార్థులు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేకమైన కమిషన్ ఏర్పాటు చేయాలి. అమర్నాథ్ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరగా న్యాయ విచారణ చేయాలి. ఈరోజు శనివారం బాపట్ల లోని వ్యవసాయ కళాశాల వద్ద నుండి పాత బస్టాండ్ వరకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీ అనంతరం జరిగిన సభ కి సిపిఎం పార్టీ ,కాంగ్రెస్ పార్టీ, వి సి కె పార్టీ పార్టీ మరియు బిసి, దళిత, ప్రజాసంఘాలు, మద్దతు ఇచ్చినారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డి శ్రీనివాస్ కుమారి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ మహిళలు మీద దాడులు జరుగుతుంటే గన్ కన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందు ఉంటారని వైసీపీ ప్రభుత్వం చెబుతుంది, కానీ మాటల తప్ప ఆచరణలో లేకపోబట్టే అమర్నాథ్ హత్య జరిగిందని అన్నారు. రాష్ట్ర మంత్రి జొగి రమేష్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ గార్లు ఫాస్ట్ ట్రాక్ కోర్టుకి కేసుని బదిలీ బదిలీ చేస్తామని చెప్పిన మాటలు ఇంతవరకు ఆచరణలో తీసుకురాలేదు, కాబట్టి ప్రభుత్వ చెప్పిన మాటలకు చేస్తున్న పనులకు పొంతన లేకుండా ఉందని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పి. మనోజ్ కుమార్, బి ఆర్య మాట్లాడుతూలి విద్యార్థి అమర్నాథ్ హత్యలాంటి ఘట్టన రాష్ట్రంలో మరలా పునరావతం కాకుండా విద్యార్థులుకి, మహిళలకు రక్షణ కల్పించే విధంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి సి కె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు యన్ జె విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, బీసీ సంఘం నాయకులు భాస్కర్ గౌడ్ మాల మహానాడు నాయకులు రోజన్ బాబు, ప్రజా సంఘాల నాయకులు టి కృష్ణమోహన్, సిహెచ్ మజుదర్, శరత్, చంద్రశేఖర్, యన్ కోటేశ్వరావు, భాస్కరరావు, శేఖర్, శామ్యూల్, సుభాషిని, రేణుక, భాను ,రవి, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 26, 27, 28 వార్డుల్లో 60 లక్షల రూపాయల అభివృద్ధి పనుల కు శ్రీకారం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): 60 లక్ష రూపాయలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . శనివారం నరసరావుపేట పట్టణంలోని సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో 26, 27, 28వ వార్డుల్లోని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా పార్టీ నేతలతో మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి పలు వార్డుల్లోని సీ.సీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలు, వాటర్ లైన్, బోరింగ్లు, ఐమాక్స్ లైటింగ్, కల్వర్టుల, పలు శంకుస్థాపన కార్యక్రమములు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు మరమత్తు పనులను పరిశీలించిన డా.గోపిరెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అవసరమైన అన్ని వసతులను కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. నరసరావుపేట పట్టణంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తున్నామని.. ముఖ్యంగా సిసి రోడ్లు, డ్రైనేజీలను ప్రాధాన్యత క్రమంలో నిర్మిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. అధికారులు మరి స్థానిక ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ వార్డు ఇంచార్జ్ లు మునిసిపల్ సిబ్బంది మరియు వార్డు సచివాలయ సిబ్బంది పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పభుత్వ ఉన్నత పాఠశాలలో మినరల్ ఆర్వో ప్లాంట్తో పాటు, మౌలిక వసతులను ప్రారంభించిన హాస్యనటుడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అడ్వైజర్ అలీ

రైల్వే కోడూరు : వివరాలను పరిశీలిస్తే అన్నమయ్యజిల్లా... కోడూరు నియోజకవర్గంలో పెనగలూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల యందు ఆంధ్రప్రదేశ్లో ఏపీ ఆన్లైన్ సంస్థ హెడ్ ఆఫీస్ స్టాటిస్టిక్ ఇన్స్టిట్యూట్స్ టిసిఎస్ సి ఓ యనమల భాస్కర్ పలం మౌలిక వసతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అడ్వైజర్ ఆలీ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందాయని ఆ పథకాలే రానున్న ఎన్నికల్లో జగన్ గెలిపిస్తాయని అన్నారు. ఆలిని చూడ్డానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. పలువురు నాయకులు ఆలిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయనసూచించారు. భారతదేశంలోని వివిధ భాషలను విద్యార్థులు నేర్చుకోవడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలనిఆయన కోరారు.

## అంబటి రాంబాబు.. మీరు హద్దు మీరు ప్రవర్తిస్తే

# మేము కూడా హద్దు మీరాల్సి ఉంటుంది : గాదె



సత్తెనపల్లి ప్రజాపాలన :ఉమ్మడి గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం లో నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మంత్రిగా బాధ్యత వహిస్తున్న అంబటి రాంబాబు గారు ఆయన శాఖ మంత్రి దృష్టి పెట్టకుండా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన వారాహి యాత్రపై నోటికి వచ్చినట్టు మాట్లాడుతూ ఉన్నారు. ఈమధ్య తలకి రంగు వేసుకోవడం మానేసి తెల్ల జుట్టుతో తిరుగుతున్న అంబటి రాంబాబు గారికి ఎంతోకొంత బుద్ధి మారుతుందని, పెద్దమనిషి తరహాలో వ్యవహరిస్తారని అందరం భావించాం. అయినప్పటికీ ఆయన ప్రవర్తన ఎలాంటి మార్పు లేకపోగా ఇంకా బుద్ధి లేకుండా తయారవుతున్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఇంతకుముందు ఎవరికో పిచ్చోడికి ఇచ్చారు, తర్వాత అంబటి రాంబాబు గారికి ఇచ్చాక ఎంతో కొంత అనుభవం ఉన్న వ్యక్తి అని ఇరిగేషన్ మీద శ్రద్ధ వహిస్తారని అందరం భావించాం. కానీ అలాంటిదేమీ లేకుండా వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంతవరకు పంట కాలువ నుండి గంపెడు మట్టి కూడా తీయకపోవడం ఇది చేతగాని తన నిదర్శనమని ఎద్దేవ చేశారు. అలాగే జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పార్టీ ప్రస్థానాన్ని తమకు నచ్చిన విధంగా కొనసాగిస్తున్నాయని, మధ్యలో అంబటి రాంబాబు గారికి వచ్చిన బాధ ఏంటని హెచ్చరించారు. మా ప్రచారానికి మాకు నచ్చిన పేరు పెట్టుకుంటాం ఆ పేరు విషయంలో కూడా అంబటి రాంబాబు గారు వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. అలాగే అంబటి రాంబాబు గారిని నిలువరించడం జనసైనికులకు పెద్ద పని కాదని, జన సైనికులకు ఉన్న సంస్కారంతోనే అంబటి రాంబాబు గారు రోడ్లమీద తిరగ కలుగుతున్నారని లేదంటే ఎప్పుడో రోడ్లు మీద నిలవరించే వాళ్ళమని తెలియజేశారు. ఇప్పటికైనా అంబటి రాంబాబు గారు హద్దుల్లో ఉండే ప్రవర్తిస్తే మంచిదని, అలాకాని పక్షంలో జనసైనికులు కూడా హద్దు మీరి ప్రవర్తించాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే ఇటీవల సత్తెనపల్లి నియోజకవర్గం లో ప్రతిపక్ష పార్టీలో చేరిన ఒక నాయకుడు జన సైనికులను ప్రలోభ పెడుతున్నారని అది మంచి పద్ధతి కాదని తెలియజేశారు. అలాగే సత్తెనపల్లి నియోజకవర్గంలో పోటీ చేసేది జనసేన పార్టీ అని, పొత్తులపై తుది నిర్ణయం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు తీసుకుంటారని, అప్పటివరకు జన సైనికులు యధావిధిగా అంతకు ముందు లాగానే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు రామచంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శులు శిరిగిరి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి మల్లేశ్వరి చట్టాల త్రినాథ్, పట్టణ నాయకులు వల్లెపు శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటస్వామి, అల్లం శెట్టి వెంకటేశ్వర్లు, రాజుపాలెం మండల ఉపాధ్యక్షులు అంచుల అనేష్, నకరికల్లు ఉపాధ్యక్షులు నాగూర్ వలి,శిరిగిరి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధికారం లోకి వస్తే ప్రతి కుటుంబానికి దాదాపు లక్ష 22 వేల రూపాయలు ఉపయోగం

**పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 24 (ప్రజా పాలన ప్రతినిధి )ప్రజల్లో జగన్ ప్రభుత్వం పై వ్యతిరేకత పెరిగిందని రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జివి. ఆంజనేయులు అధ్యక్షతన శనివారం టిడిపి ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. లి ఈ సమావేశంలో మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత కన్నా లక్ష్మి నారాయణ, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ చదలవాడ అరవింద్ బాబు, మాచర్ల నియోజకవర్గ ఇంచార్జ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జివి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గ్రాఫ్ పడిపోయిందని, రోజు రోజుకి ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. ఒకప్పుడు అన్ని వ్యవస్థలను చంద్రబాబు అభివృద్ధి చేస్తే, నేడు దేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా మన రాష్ట్ర ప్రతిష్టను వైసిపి ప్రభుత్వం దిగజార్చిందని, వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించారన్నారు. రాష్ట్రం అప్పుల్లోకి వెళుతున్న ప్రతీసారి చంద్రబాబు మాత్రమే అప్పుల నుండి బయటపడేశారని, జగన్ ప్రభుత్వానికి దోపిడీ చేయటం తప్ప సంపదను సృష్టించడం తెలియదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యతుకు గ్యారెంటీ మినీ మ్యానిఫెస్టో ద్వారా, టిడిపి అధికారం లోకి వస్తే ప్రతి కుటుంబానికి దాదాపు లక్ష 22 వేల రూపాయలు ఉపయోగం కలుగుతుందని, ఈ మ్యానిఫెస్టో కు ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు.. భవిష్యత్ కి భరోసా పేరుతో పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, మాచర్ల, గురజాల, సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాలలో టీడీపీ బస్సు యాత్ర ఈ నెల 26 నుంచి 30 వరకు కొనసాగుతుందని, ఈ బస్సు యాత్రలో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, టిడిపి నేతలు గొట్టిపాటి జనార్దన్ బాబు, మన్నాన్ షరీఫ్, చల్లా సుబ్బారావు, పులిమి రామిరెడ్డి, బండారుపల్లి విస్సేశ్వరరావు, శ్రీను, సుధీర్, మాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో రైతులకు మొండి చెయ్యి



నరసాపురం, జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) : రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పి మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక గత నాలుగేళ్లలో రైతులకు చేసింది శూన్యమని కనీసం మునిగిన పంటకు రైతులకు తగిన పరిహారం కూడా ఇవ్వడం లేదని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు విమర్శించారు. శనివారం ఆయన నరసాపురం మండలం ఎల్.బీ చర్ల గ్రామంలో పంట మునిగింది పరిహారం ఇవ్వండి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా వైసిపి ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం ఇవ్వడంలేదని తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాక పంట నష్టాన్ని తాము భరిస్తామని రైతులకు తగిన పరిహారం చెల్లిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతుల నుండి పంట నష్టానికి సంబంధించిన అర్జీలను స్వీకరించారు. తమ అధికారం చేపట్టాక తగిన పరిహారం అందిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, గ్రామ అధ్యక్షుడు బైనపాలెం శివశంకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, నాయకులు శంకరపు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, వాతాడి నారాయణమూర్తి, కటకంశెట్టి పెద్దిరాజు, మాగంటి ప్రహ్లాదు, తిరుమలశెట్టి సత్య నారాయణ, మాగంటి వెంకట సత్యనారాయణ, కూనపరెడ్డి నారాయణరావు, కటకంశెట్టి గురవయ్య నాయుడు, వాతాడి రాంబాబు, కొప్పర్తి రాజు, పలువురు పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గోలి సేవలు వెలకట్టలేనివి



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 24: సాహితీ, కళారంగాలకు గోలి లక్ష్మయ్య అందిస్తున్న సేవలు అపారమైనవి. కళామతల్లి ముద్దుబిడ్డగా, సౌజన్య మూర్తిగా తెలుగు రాష్ట్రాల్లో ఆయన విశేష ఖ్యాతిని గడించారు. విద్యార్థుల చేత పుస్తకాలు చదివించాలని పుస్తకోద్యమం అనే భావనకు శ్రీకారం చుట్టారు. బాపట్ల లో భావపురి పుస్తకోద్యమ సమితి ని స్థాపించారు. లక్షయ్య బాపట్ల కు చేసిన సేవలు మరపురానివి. బదిలీపై వెళ్తున్న డి.ఎస్.పి గోలి లక్షయ్యను పలు సంఘాల వారు ఘనంగా సన్మానించారు. రైస్మిల్లర్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి బి వి యెస్ కె ట్రస్ట్ అధినేత డాక్టర్ శరత్ బోస్ అధ్యక్షత వహించారు. కవులు కలిమిశ్రీ, అయినాల మల్లేశ్వర రావు, పావులూరి శ్రీనివాసరావు, వెంపటి సత్యన్నారాయణ, మన్నే శ్రీనివాసరావు, సమితి అధ్యక్షులు డాక్టర్ పిసి సాయిబాబు, చిత్రకారుడు జీవి, గ్రంధాలయాధికారి శివాజీ గణేశన్, మల్లికార్జున, మానం అప్పారావు, వి హరిబాబు, డా ఏ ఎం వరప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

రూపాయి పెట్టుబడి లేకుండా...
భాగస్వాములు అవ్వండి...

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా, కొన్ని వర్గాలు,కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన, 3 ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలను ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే OC లలోని అభ్యుదయ వాదులు , బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లిం,మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"

అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజాపాలన తెలుగు దినపత్రిక ను మండలాల వారీగా పెట్టుబడి లేకుండా 60 % - 40% నిష్పత్తిలో పాట్నర్ షిప్ ఇస్తుంది. మీ మీ ప్రాంతం లో 100 లేదా 50 పేపర్లు చొప్పున తీసుకొని పార్టనర్గా చేరి మీ ప్రాంతంలో పత్రికాధిపతిగా ఆదాయంతో పాటు ఎనలేని గౌరవాన్ని పొందండి.

వివరాలకు ఈ క్రింది నంబర్లలో సంప్రదించండి.
8886022523,9000621111,9948725373

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 25, జూన్ 2023

# ప్రశ్నకు భయపడిన పాలకుల ఆయుధం 'ఊపా'!

'ఏదేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం. నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం' ఇది శ్రీశ్రీ మానవ జాతి పరిణామక్రమం గురించి రాసిన కవిత. ఈ ఆధునిక సమాజంలో కూడా బలహీనులపై, ప్రశ్నించే వారిపై ఎటుచూసినా పీడనలు, బంధనాలు, నిర్బంధాలు, చెరశాలలు. ప్రశ్నించేవారిపై దేశద్రోహులుగా, ఉగ్రవాదులుగా ముద్రలు వేసి, బెయిల్ కూడా రాని 'ఊపా', 'దేశ ద్రోహం' లాంటి కఠిన చట్టాల ద్వారా నిర్బంధించటం చూస్తున్నాము. ఈ చట్టం ప్రకారం నిందితులే తాము నిర్దోషులమని నిరూపించుకోవాలి. కవి వరవరరావు, ప్రొఫెసర్ సాయిబాబా, సుధా భరద్వాజ్ లాంటి వారు అనుభవిస్తున్న దుర్భర జైలు జీవితమే దీనికి నిదర్శనం. బేడీలతోనే మరణించిన ఎనిమిది పదుల వయస్సు దాటిన గిరిజన హక్కుల పోరాటయోధులు స్టాన్ స్వామి వంటివారిపై అమలు చేస్తున్న నిర్బంధాలను బట్టి చూస్తే పూర్తిస్థాయి మెజారిటీ ఉన్నప్పటికీ నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రశ్నించే వారిని చూస్తే ఎంత భయపడుతుందో అర్థం అవుతున్నది. బెయిల్ తిరస్కరణ నేపథ్యంలో వేలాది మంది జైళ్ళలోనే మగ్గుతున్న దీనస్థితిని చూస్తున్నాము. జీవితచరమాంకంలో ఉన్న వరవరరావు, 90శాతానికి పైగా అంగవైకల్యంతో బాధపడుతున్నటువంటి సాయిబాబా లాంటి ప్రొఫెసర్లు, వృద్ధులు బెయిల్ దొరకక, బెయిల్ దొరికినా బయటికి విడుదల కానటువంటి దౌర్భాగ్య పరిస్థితులు నేడు దేశంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా తాడ్వాయి పోలీస్ పరిధిలో 152 మందికి పైగా విద్యాధికులు, పౌరహక్కుల కార్యకర్తలపైన 'ఊపా' కేసులు బనాయించారు. అందులో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కాశీం, ప్రొఫెసర్ పద్మజా షా, సంధ్య, విమలక్క తదితరులపై ఊపా కింద కేసులు మోపబడ్డాయి. అన్ని వర్గాల ప్రజల నుంచి వచ్చిన నిరసనల నేపథ్యంలో ప్రొఫెసర్ హరగోపాల్, పద్మజాషా, తదితర ఐదుగురిపైన ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో కేసులను ఉపసంహరణ చేయడం జరిగింది. మిగిలినవారిపైన ఆ కేసు కొనసాగించబడుతున్నట్లుగా పోలీసు అధికారులు పేర్కొన్నారు. వారందరినీ కూడా తక్షణం విడుదల చేసి, నేరం ఏదైనా వుంటే ఉగ్రవాద చట్టాలు గాక సామాన్య చట్టాల పరిధిలోకి తీసుకురావాలి. ఉగ్రవాదులకు ఉద్యమకారులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని కూడా గమనించకుండా పోలీసులు వారిపై అత్యుత్సాహంతో 'ఊపా' లాంటి క్రూరచట్టాన్ని ఉపయోగించడం దారుణం. ఇటువంటి కేసులను అనుమతించకుండా, చీటికిమాటికీ నిర్బంధ చట్టాలను ప్రయోగించకుండా ఉంటే ప్రభుత్వానికి ప్రజల నుంచి, సమాజం నుంచి, ప్రజాతంత్రవాదుల నుంచి తగిన మద్దతు లభిస్తుంది. పోలీసుల అత్యుత్సాహం ఎటువంటిదంటే- 1987లో నేను కొత్తగూడెం మండల అధ్యక్షునిగా ఉన్న కాలంలో నాపైన కూడా ఆనాడు ఉన్న ఉగ్రవాద నిరోధక చట్టం 'టాడా' కింద అరెస్టయి వరంగల్ జైలులో నిర్బంధాన్ని ఎదుర్కొన్నాను. ఆనాడు అసెంబ్లీలో ఈ ఘటనపై కమ్యూనిస్టు పార్టీ, ఇతర ప్రతిపక్షాలు పెద్దయెత్తున ప్రభుత్వాన్ని నిలదీయడంతో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జోక్యంతో ఆ కేసును ఉపసంహరించడం జరిగింది. ఒక్కసారి 'ఊపా' లాంటి చట్టాల స్వరూపాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే 2018-2020 సంవత్సరాల మధ్య 4690 మందిని ఈ చట్టం కింద అరెస్టు చేసినట్లుగా రాజ్యసభలో సీపీఐ ఎంపీ సంతోష్‌కుమార్ ప్రశ్నకు యూనియన్ హోంశాఖా మంత్రి సమాధానం ఇచ్చారు. పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన నేషనల్ క్రైమ్ రిపోర్టు ప్రకారం ఇందులో 149 మంది పైన మాత్రమే నేరారోపణలు నిర్ధారణ అయ్యాయి. 2016 నుంచి 2020 వరకు 24,134 మందిని నిర్బంధిస్తే, అందులో కేవలం 212 మందిపై మాత్రమే నేరనిర్ధారణ జరిగింది. డేటా నివేదిక ప్రకారం ఉగ్రవాద చట్టం కింద అరెస్టు అయినవారిలో 97.5 శాతం బెయిల్ రాకుండా, విచారణ జరగకుండా జైలులోనే మగ్గుతున్నారు. 2016 నుంచి 3047 మంది, 2017 నుంచి 4098 మంది, 2018 నుంచి 4862 మంది, 2019 నుంచి 5645 మంది, 2020 నుంచి 6482 మంది అండర్ ట్రైయిల్స్ ఎటువంటి విచారణ, బెయిల్, విడుదలకు నోచుకోకుండా జైలులోనే మగ్గుతున్నారు. ఊపా లాంటి చట్టాల కింద నిర్బంధితులైన వారి నేపథ్యం చూస్తే దాదాపు అందరూ విద్యాధికులే, పేరెన్నికగన్న ప్రొఫెసర్లే. వారు చేసిన నేరమేమిటి? దొంగతనాలు చేశారా? దోపిడులకు పాల్పడ్డారా? అత్యాచారాలు అవినీతి లాంటి ఆరోపణలు ఏమైనా ఉన్నాయా? దేశ సంపదను కొల్లగొట్టారా? వారు చేసిన ఏకైక నేరం ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం. అన్యాయం జరిగిందని ప్రశ్నించడమే నేరమైతే నాటి గౌతమబుద్ధుడు, జీసస్ క్రీస్తు, కారల్ మార్క్స్, మార్టిన్ లోదర్ కింగ్, నెల్సన్ మండేలా, భగత్‌సింగ్... అందరూ నేరస్థులే. ఎమర్జెన్సీని వ్యతిరేకించిన జయప్రకాశ్ నారాయణ కూడా నేరస్థుడే. ఎమర్జెన్సీని చీకటి దినంగా అభివర్ణించిన ప్రధాని మోదీ మరి కాలసర్పం లాంటి ఊపా చట్టాన్ని ఎలా కొనసాగిస్తారు. టాడా, పోటా, ఊపా లాంటి చట్టాల పాపం కాంగ్రెసుదైతే, ఆ చట్టాలను మరింత కఠినతరం చేసిన పాపం బీజేపీది కాదా? ఇటువంటి చట్టాలను వ్యతిరేకించాల్సిన బాధ్యత ఉన్న బీఆర్ఎస్ లాంటి ఉద్యమపార్టీలు ఈ చట్టాలను ఉపయోగించి పాలన చేయడం అంతకంటే అన్యాయం కాదా? ప్రశ్నే లేకుంటే తెలంగాణ ఉద్యమం, ఆ వెలుగులో తెలంగాణ ఆవిర్భావం జరిగేవా? ప్రశ్నే లేకుంటే సమన్యాయం, సౌభ్రాతృత్వంతో కూడిన రాజ్యాంగాన్ని పొందగలిగేవారమా? అసలు ప్రశ్నే లేకుంటే నేడు మనం అనుభవిస్తున్న సాంకేతిక ఆవిష్కరణలు సాధ్యమయ్యేవా? ప్రశ్న అంటేనూ, ప్రశ్నించేవాడంటేనూ పాలకులకు ఉన్న భయం నుంచి పుట్టినవే ఈ నిర్బంధ క్రూరచట్టాలు. ఏ చట్టమైనా మనిషి మనుగడ కొరకే ఉండాలి. మనిషి జీవితాన్నే హరించే చట్టాలను పాతరేయాల్సిన అవసరం ఉన్నది. మనిషిని భౌతికంగా నిర్బంధించవచ్చు, కానీ భావాలను అణచివేయడం, అంతం చేయడం చరిత్రలో ఏ నియంతకూ సాధ్యం కాలేదు. పాలకులు ఈ అంశాన్ని గమనంలో పెట్టుకొని భావాల సంఘర్షణను అడ్డుకోరని ఆశిద్దాం. 'ఊపా' వంటి క్రూరమైన చట్టాలను రద్దు చేసేవరకు పోరాడుదాం.

# దళితులను సామాజికంగా... ఆర్థికంగా అణచివేస్తున్న పాలకులు

భారతదేశం ఈనాడు వస్తు కొనుగోలు వికసిత సామర్థ్యంలో మునిగి తేలుతుంది. వస్తువులు అమ్మడంలో మాత్రం బాగా వెనుకబడి ఉంది. దీనికి కారణం ప్రపంచీకరణంలో విస్తరిల్లుతున్న వస్తు వ్యామోహ జీవన సంస్కృతి. ఎవరైతే వస్తువులు విరివిగా కొంటున్నారో వారికి వస్తువులు అమ్మాలనే భావన కలుగుట లేదు. కారణమేమిటంటే మనకి చైనా వలె, జపాన్ వలె, మన వస్తువులు ప్రపంచీకరణ చేయాలనే భావన కలుగుట లేదు. ఆ భావ ప్రేరణ కూడా భారతదేశ ఆర్థికాభివృద్ధికి మూలం అవుతుంది. వ్యాపార, వికాస, సాంస్కృతిక అధ్యయన కేంద్రాలు పెరగాలి. "ఒక మహిళ మొత్తం జీవితంలో నేను ఎన్ని వస్తువులు కొంటున్నాను? దీనిలో నా ఉత్పత్తి సామార్థ్యం ఏమైనా ఉందా?" అని ప్రశ్నించుకోగలగాలి. ఉత్పత్తి అనేది ఒక సాంకేతిక జీవన క్రియ. ఉత్పత్తిలో ఆనందం ఉంది. నేత నేసే స్త్రీలో ఒక చిరునవ్వు కన్పిస్తుంది. ఈ రోజు కంచి, ఉప్పాడ, ధర్మవరం వంటి ప్రాంతాలలో నేయబడిన చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందడానికి కారణం ఉత్పత్తి సామర్థ్యం. ఉత్పత్తి సౌందర్యం. కంచి చీర కంటే కూడా ఉప్పాడ, గద్వాల చీరలలో సొగసు ఎక్కువగా ఉంది. అంటే ఒక వస్తువును తయారు చేయడంలో శిల్ప రహస్యాలు కనిపెట్టాలి. దేశ జనాభాకి తగ్గట్టుగా ఉత్పత్తి సామర్థ్యం భారత దేశంలో పెరగటం లేదు. మన జనాభాకు ప్రతీ సంవత్సరం ఒక కోటీ నలభై లక్షల మంది అదనంగా చేరుతున్నారు. ఈ సంఖ్య ఆస్ట్రేలియా మొత్తం జనాభాకి సమానం. అంటే మనం జనాభాను ఉత్పత్తి చేస్తున్నంతగా సంపదను ఉత్పత్తి చేసుకోలేకపోతున్నాం. జనాభాకి తగిన ఆహార ధాన్యల పెరుగుదలను కూడా మనం విస్తృతి చేసుకోలేక పోతున్నాం. మనం పౌష్టికాహారానికి సంబంధించిన ధాన్యాలను తక్కువగా పండించి పౌష్టికేతర ధాన్యాలను ఎక్కువగా పండిస్తున్నాం. జొన్నలు, సజ్జలు, ఒరిగలు, కొర్రలు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర, మెంతులు వంటివి తక్కువగా పండించుకుంటున్నాం. దానివల్ల మనం సరైన ఎగుమతులు చేసుకోలేకపోతున్నాం. భారతదేశంలో ఎగుమతి సామర్థ్యం తక్కువగా ఉంది. దిగుమతి సామర్థ్యం ఎక్కువగా ఉంది. నిజానికి మనిషికి వస్తు కాంక్ష పెరిగింది. ఈ విషయాన్ని యు.పి.ఐ. మనకు వివరిస్తుంది. యు.పి.ఐ. అంటే 'యునైటెడ్ పేమెంట్ ఇంటర్‌ఫేజ్' అని అర్థం. ఈ సౌకర్యం వల్ల గ్రామాల నుంచి ఎక్కువ వస్తు కొనుగోలు జరుగుతున్నట్లు రిపోర్టులు చెబుతున్నాయి. అంటే గ్రామాలు డిజిటల్ పేమెంట్స్‌లలో ఆసక్తిగా ఉండుటకు కారణం పట్టణాలకు ప్రయాణం కష్టతరం కావడం, అక్కడి షాపులలో వస్తువులకు కూడా అధిక రేట్లు ఉండటం, చూపుడు వేలుతోనే పని అయిపోవడం, బ్యాంకులలో డబ్బుల కోసం గంటలు గంటలు నిలబడే బాధ తగ్గడం, తమ ఫోన్ నుంచి ఆన్‌లైన్ పేమెంట్స్ తోటే అవతల వారికి డబ్బులు చేరడం చాలా సులువై ఉన్నది. అందువల్ల డబ్బులు పంపే విధానం, వస్తువులు కొనే విధానము, వస్తువు ఇంటికి చేరే విధానం అన్నీ సులువుగా ఉన్నాయి. అందువల్ల యు.పి.ఐ. విధానం విస్తృతి చెందుతున్నది. నిజానికి ఇప్పుడు భారతదేశ గ్రామీణ వ్యవస్థలో ఉత్పత్తిని పెంచవలసిన చారిత్రక బాధ్యత మన ముందుకు వచ్చింది. దీనికి దళిత, బహుజన స్త్రీలలో ఉండే ఉత్పత్తి సామర్థ్యాన్ని గుర్తించి వారిని ప్రభుత్వం ప్రోత్సహించడం ద్వారానే ఈ గ్రామీణ పారిశ్రామిక విధానం అభివృద్ధి చెందుతుంది. దేశంలో స్త్రీల నుండి వస్తున్న ఉత్పత్తులు చూస్తే తివాచీలు, శాండిల్ ఉడ్, నూనెలు, సబ్బులు, చేనేత వస్త్రాలు, విత్తనాలు, ఎర్ర చందనం, బేరింగ్‌లు, ప్రత్తి, రసాయనాలు, ఫలాలు, కూరగాయలు, పసుపు, కాఫీ గింజలు, శిల్కు చీరలు, గ్రుడ్లు, గ్రానైట్, శాస్త్ర పరికరాలు, సంగీత వాయిద్యాల విడి భాగాలు, బిస్కెట్లు, బాస్మతి రైస్, అల్లిక వస్త్రాలు, కలంకారీ వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు వీటన్నిటినీ ప్రపంచ దేశాలు భారతదేశం నుంచి కోరుతున్నాయి. అయితే మనం ప్రపంచ దేశాలకు అందించలేక పోతున్నాం. ముఖ్యంగా లండన్, కెనడా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా వంటి అనేక దేశాలలో చైనా వస్తువుల కంటే భారతదేశ వస్తువులే ఎక్కువగా ఇష్టపడతారు. అందుకే అంబేద్కర్ వస్తూత్పత్తిలో కులాన్ని నిర్మూలించాలని చెప్పారు. ఎందుకంటే దళిత బహుజన స్త్రీలలో కళా, శ్రమ సమ్మిశ్రితంగా ఉంటాయి. దళిత స్త్రీలు తమ శిల్ప నైపుణ్యాన్ని ప్రతీ ఉత్పత్తిలోనూ కనబరుస్తారు. మార్కెటీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ వారి ఉత్పత్తులను ఎగుమతి చేసే యంత్రాంగానికి అవరోధాలు కల్పిస్తున్నాయి. నిజానికి అరిశెలు, బూరెలు, జంతికలు, చెక్కలు, కజ్జికాయలు, పాల సాలికలు, జీడిపప్పు పాకాలు, మినపుండలు, వేరుశనగ ఉండలు, మురుకులు, సాకి ఇవన్నీ చేయటంలో దళిత స్త్రీలు సిద్ధహస్తులు. అయితే స్వగృహ వ్యాపార సంస్థలు వీరి చేతులలో లేవు. వీరు కూలీలుగానే పనిచేస్తున్నారు. ఈస్ట్ గోదావరిలో పూత రేకులు, పచ్చళ్ళు, మామిడి తాండ్ర, కొబ్బరి లౌజులు చేసే స్త్రీలు కూడా దళితులే. అయితే వారు కూలీలుగానే పనిచేస్తున్నారు. వారి చేతులకు రంధ్రాలు పడుతున్నాయే కానీ వారి చేతుల్లో డబ్బులు పడుటలేదు. అదే అంబేద్కర్ చెప్పినట్టు వస్తు ఉత్పత్తి యజమానులుగా దళిత స్త్రీలు ఎదిగినప్పుడే వారు ప్రపంచ మార్కెట్టులో భాగస్వాములు కాగలుగుతారు. అందుకే ప్రభుత్వాలు కులాధిపత్య భావాలు వదలి పెట్టి దళిత బహుజన స్త్రీలు ప్రపంచ మార్కెట్టులో తమ వస్తువులు అమ్మగలిగిన స్థాయికి వారికి 50% రాయితీలు కల్పించి, ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయవలసివుంది. దళిత స్త్రీల పరిస్థితి ఇలావుంటే వారి పిల్లల పరిస్థితి ఇంకా దారుణంగా వుంది. వారిని బాలకార్మికులుగా హోటళ్ళలో, సినిమా హాళ్ళల్లో, బేకరీల్లో, గనుల్లో, గాజు ఫ్యాక్టరీలలో, వజ్రాల కోతల్లో వాడుతూ ఉన్నారు. దాని వల్ల వారు నిరక్షరాస్యులు అవుతున్నారు. ఇంతవరకు మనం 40% మందికి అక్షరాలు నేర్పలేకపోయాము. ఎక్కువ మంది గ్రామాలలోని స్త్రీలు నిరక్షరాస్యులు కావడం వల్ల కూడా ఉత్పత్తి సామర్థ్యంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. వయోజన విద్యలో 100% మనం సాధించకుండా పిల్లలకు ఇంగ్లీషు విద్య బోధించడం ద్వారా తల్లులకి పిల్లలకి మధ్య దూరం పెరుగుతుంది. దాని వల్ల ఆన్‌లైన్‌లో పిల్లలు కొనే వస్తువుల గురించి కూడా తల్లులకు తెలియడం లేదు. అందువల్ల వీరికి ఉపయోగపడే వస్తువులే కాక వీరికి ఉపయోగపడని వస్తువులు కూడా కొనుగోలు చేస్తున్నారు. ఇంటిలోని డబ్బులు వ్యర్థం చేస్తున్నారు. ఉదాహరణకి శక్తినిచ్చే ఆహార పదార్థాలైన బాదం పప్పు, జీడిపప్పు, ఖర్జూరం, తేనె వంటివి కాకుండా బర్గర్లు, పిజ్జాలు వంటివి తెప్పించుకుంటున్నారు. అయితే వీటిలో ఎక్కువగా కల్తీ వస్తువులు, నాసిరకం పదార్థాలతో చేసినవి రావడం వంటివి కూడా వీరు గుర్తించలేకపోతున్నారు. ఈ నాసిరకం ఆహార పదార్థాలలో కూడా ప్లాస్టిక్ కవర్లలో రావడం వలన మరింత ప్రమాదం ఏర్పడుతుంది. ఈ కల్తీ ఆహార పదార్థం వల్ల గుండె, కాలేయం, మూత్ర పిండాలు, చర్మ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పదార్థాల వల్ల ఎంతో మంది యువతీ యువకులకు జీర్ణాశయాలకు రంధ్రాలు పడి, అల్సర్లకు గురవుతున్నారు. ముఖ్యంగా హోటళ్ళు, రెస్టారెంట్లు, స్వీట్ హోమ్‌లలో కల్తీ పిండి, కాచిన నూనె వాడటం వల్ల వివిధ రకాల క్యాన్సర్లు వ్యాపిస్తాయి. నిజానికి 2016-17లో 8.3% శాతంగా ఉన్న ఇండియా జి.డి.పి. వృద్ధిరేటు 2019-20లో 3.9% శాతానికి దిగజారిపోయింది. దీనికి కారణం సంఘటిత అసంఘటిత రంగాలన్నింటినీ ప్రభుత్వం దెబ్బతీస్తూ వెళుతోంది. నిజానికి ఈ రోజు సేవారంగంలో అంతర్జాతీయ బ్రాండ్లుగా నిలిచిన అమెజాన్, ఫేస్‌బుక్, గూగుల్ వంటివి. అమెరికాలో పుట్టి దేశ దేశాలు విస్తరించాయి. ఆ ఉత్పత్తులు కొనడంలో భారతదేశం ముందుంది. కానీ ఆ ఉత్పత్తుల నాణ్యత తగ్గిపోయింది. అయితే భారతదేశం ఎందుకు ఉత్పత్తులను పెంచుకోలేక పోతుంది? ఆయా దేశాలలో కులతత్వం లేకుండా ప్రావీణ్యతను బట్టి, ప్రాధాన్యతను బట్టి అందరికీ అవకాశాలు కల్పిస్తున్నారు. కానీ మన దేశంలో కులం, మతం, వర్గం ఉత్పత్తి సామర్థ్యాన్ని వెంటాడుతున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో వ్యవసాయ పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, సేవారంగం, చిన్న కమతాలు దెబ్బతింటూ వెళుతున్నాయి. దీనికి కారణం పాలకవర్గం, పెట్టుబడిదారీ వర్గం అవినీతి ఊబిలోకి కూరుకుపోవడమే. భారతదేశంలో దళితుల ఉత్పత్తి క్రమాన్ని దెబ్బతీయుట వలనే జి.డి.పి. పడిపోయింది. ఎందుకంటే దళితులు నిజాయితీ గల శ్రామికులు. వారు నాటువేసిన, కోత కోసిన, కలుపు తీసిన, ఇది మా పొలం అని అనుకొని చేస్తారు. నిజానికి మినుము ఏరడం, పెసర కొయ్యడం, ప్రత్తి తియ్యడం, ఎండు మిరపకాయలు కోసి కల్లంలో వెయ్యడం ఇవన్నీ నైపుణ్యంగా చేసేది దళిత స్త్రీలే. దళిత స్త్రీలకు వెన్నుపూస బలం ఎక్కువ. వారు పనిలో అలసిపోరు. నిజానికి ధర్మవరం, కంచి, ఈపురుపాలెం, వేటపాలెం, జాండ్రపేట, పందిళ్ళపల్లెలో దేవాంగులు పద్మశాలిలకే నేత పనులు పరిమితం చేశారు. ప్రాచీన కాలంలో దళితులే సొగసైన నేతగాళ్ళు. వీరిని నేత నుంచి తప్పించి కోతకు నెట్టారు. మొదట సముద్రంలో చేపలు పట్టింది దళితులు. తరువాత చేపలు పట్టే వారికి వేరే పేర్లు పెట్టారు. నిజానికి దళితులను ఉత్పత్తి రంగాల నుండి నెట్టివేసే పెద్ద ప్రయత్నం వందల సంవత్సరాలుగా జరిగింది. వ్యాపార రంగం నుండి కూడా దళితులను నెట్టి వేశారు. మరో ప్రక్క దళితుల చేతిలో ఉన్న తోళ్ళ పరిశ్రమను అగ్రకులాలు స్వాయత్నం చేసుకున్నారు. అయినప్పటికి దళిత స్త్రీలు ఈనాడు మొత్తం సామాజిక శ్రమలో ఎనభైశాతం భారాన్ని మోస్తూ జాతీయ ఆర్థిక రంగాన్ని పరిపుష్టంగా చేస్తున్నారు. వ్యవసాయ రంగంలో ప్రముఖపాత్ర వహిస్తున్న దళిత స్త్రీలు ఆనకట్టలు, భవనాలు, రోడ్ల నిర్మాణాల్లో కూడా తమ శ్రమను ధారపోస్తున్నారు. బట్టల మిల్లులు, బీడి పరిశ్రమ, సిమెంటు ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, క్వారీ పనులు.... ఇలా ఎన్నో రంగాల్లో దళిత స్త్రీలు పనిచేస్తున్నారు. ఒక వైపు ఇలా శ్రమిస్తూ కూడా మరోవైపు గృహ జీవనానికి సంబంధించిన పిల్లల పోషణ, సుదూర ప్రాంతాల నుండి కట్టెలు కొట్టి మోసుకురావడం, నీళ్ళు తేవడం వంటి పనులన్నీ దళిత స్త్రీలు చేస్తున్నారు. అందువల్లే మొత్తం భారతీయ "శ్రామిక శక్తి"లో దళిత స్త్రీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారనేది సామాజిక ఆస్తిక వాస్తవం. దళిత స్త్రీల సాంఘిక శ్రమ ఏవిధంగా భారత దేశ నిర్మాణానికి తోడ్పడుతుందో గమనిస్తే, భారతీయ సమాజం దళిత స్త్రీలకు ఎంతగా ఋణపడి వుంటుందో మనం అర్థం చేసుకోగలం. అప్పుడే దోపిడి వర్గం ఈ స్త్రీలకు ఎంతగా కృతజ్ఞత చూపాలో కూడా మనకు అవగతమౌతుంది. ప్రధానంగా వ్యవసాయ కార్మికులైన దళిత స్త్రీలు ఇంకా ఊరి బయట పూరి గుడిసెల్లో తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. పోషకారహార లోపం వలనే కాక సంతానం కలిగే క్రమంలో కూడా వారు బలహీనులౌతున్నారు. అయితే ఈనాడు దళిత బహుజన ఉత్పత్తి శక్తులు అయిన స్త్రీలకు సరైన పారిశ్రామిక అవకాశాలు కల్పిస్తే తప్పకుండా దళిత స్త్రీలు పెద్ద ఎత్తున భారతదేశం యొక్క ఆర్థిక సంపద పెంచడానికి కారకులౌతారు. ఇకపోతే ఐక్యరాజ్య సమితి ప్రకటించిన 2023 ప్రపంచ జనాభా నివేదిక ప్రకారం, ఇండియా జనాభాలో 0-14 ఏళ్ళ వయస్సుగల వారు 25%, 10-19 ఏళ్ళ వయస్సు గల వారు 18 శాతం, 10-24 ఏళ్ల వయస్సు గల వారు 26 శాతంగా ఉన్నారు. 15-24 ఏళ్ళ వయస్సు గల వారు 25.4 కోట్లు. మొత్తానికి చూస్తే భారతదేశ జనాభాలో 68 శాతం మంది 15-64 ఏళ్ళ వయస్సు గల వారని, కేవలం 7 శాతం ప్రజలు మాత్రమే 65 ఏళ్ళ వయస్సు పైబడిన వాళ్ళని ఈ నివేదిక చెబుతోంది. ఇండియా జనాభాలో 50 శాతం ప్రజలు 25 సంవత్సరాల వయస్సు లోపు వారు. కనుక ఈ దేశానికి గల యువశక్తి ఓ గొప్ప సదవకాశం. ఈ యువ శక్తిని ఆర్థిక ప్రగతి పథంలో నడిపించగల్గినట్లైతే ఈ దేశం అద్భుతాలు సాధిస్తుంది. విద్య, వైద్య-ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులు పెంచడం ద్వారా యువతకు నాణ్యమైన ఉద్యోగ కల్పన ముఖ్యంగా బాలికలకు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా భారతదేశం ఉజ్వల భవిష్యత్తును సాధించ వచ్చునని ఐక్యరాజ్య సమితి ప్రకటించిన ఇండియా 2023 జనాభా నివేదిక అభిప్రాయపడింది. ఏ దేశమైనా పురోగమించడమంటే అర్థం ఆ దేశంలో ఉన్న సామాజిక, ఆర్థిక అంతరాలు క్రమేనా నిర్దిష్ట కాల వ్యవధిలో అంతరించిపోవడం. స్త్రీ పురుష వ్యత్యాసాలు లేకుండా సకల జనులకు నిత్య జీవన ఉత్పత్తి రంగంలో సమానావకాశాలు ఏర్పడడం. ప్రజలందరికీ ఒకే తరహా విద్య, విద్యాలయ సౌకర్యాలు ఉండడం. అందరికీ వైద్యం అందుబాటులో ఉండటం. అందరికీ శుభ్రమైన గాలి, నీరు, వెలుతురు, పరిశుభ్రమైన వాతావరణం గల నివాసం లభ్యమవటం. ఉపాధి కల్పనా బాధ్యతలు సామాజిక, ప్రణాళికా బద్ధంగా ఉన్నత ప్రమాణాల, ప్రాధాన్యతల సమాహారంగా సమకూరడం. ఇకపోతే భారత దేశంలో సామాజిక ఆర్థిక పరిపుష్టి జరగాలంటే తప్పకుండా మనం అన్ని శ్రేణులను ఉత్పత్తి రంగంలోకి ఆహ్వానించాలి. నూతన పారిశ్రామిక వ్యవస్థను చైనా వలె అభివృద్ధి చేయాలి. కొన్ని విషయాలలో చైనాను, జపాన్‌ను ఆదర్శంగా తీసుకోవడంలో తప్పులేదు. ఏదైన నిజాయితీ గల శక్తి భారతదేశ స్త్రీల దగ్గర ఉంది. స్త్రీలను కుల వివక్షతతో చూడకూడదు. స్త్రీలు మాతృస్వామిక జీవన వ్యవస్థలను కలిగిన గొప్ప శక్తులు. వారికి స్వార్థం ఉండదు. పాలక వర్గాలు అవినీతి ఊబి నుండి బయటకు వచ్చి, భారత సామాజిక ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసుకోవాల్సి ఉంది. అందుకే "అంబేద్కర్ కులం పునాదుల మీద ఒక జాతిని నిర్మించలేరు, ఒక నీతిని నిర్మించలేరు" అన్నారు. సామాజిక ఆర్థిక విప్లవాలు పరస్పర సంబంధితాలు. పరస్పర ప్రేరకాలు, పరస్పర స్ఫోరకాలు, అంబేద్కర్ ఆర్థిక సమతా మార్గమే దేశానికి విముక్తి మార్గం.



డాక్టర్ కత్తి పద్మారావు.
ప్రముఖ కవి, సామాజిక ఆర్థిక వేత్త,
9849741695

## పదవీ విరమణ చేసిన హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్.,



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: నగరంలో పనిచేస్తున్న హెూంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హెూంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హెూంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హెూంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే. ఈ సందర్భంగా మహిళా హెూంగార్డ్ (డబ్ల్యు. హెచ్.జి. నెం 556 ) శ్రీమతి కర్రే మల్లీశ్వరి విజయవాడ నగర హెూంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ ది. 15.06.2023వ తేదీన పదవీ విరమణ చేసినారు. హెూంగార్డు శ్రీమతి కర్రే మల్లీశ్వరి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5 లక్షల నగదు చెక్కును ది. 24.06.2023వ తేదీన పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., చేతులమీదుగా పదవీ విరమణ చేసిన హెూంగార్డు కర్రే మల్లీశ్వరికి అందజేయటమైనది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. మోకా సత్తిబాబు , హెూంగార్డు ఆర్.ఐ. శ్రీ కృష్ణ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ లు వారి పరిధిలోని ప్రతీ ఒక్క గృహాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకోవాలి: కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం ప్రజాపాలన ప్రతినిధి: : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనం కలుగచేసేలా ఇంటింటి సర్వే




లో లబ్ధిదారుల నుంచి సమగ్ర డేటా సేకరించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత ఆదేశించారు. శనివారం సాయంత్రం రాజవోలు గ్రామంలో జగనన్న సురక్ష గృహ సందర్శన కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ సందర్భంలో ప్రజలతో, వాలంటీర్లు తో ముఖాముఖి సంభాషించారు . ఈ సందర్భంగా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ, ప్రజలకు అందచేసే పౌర సేవల కోసం నిబద్ధత, జవాబుదారీ తనం కలిగి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని న్నారు. ఆ క్రమంలో స్పందన, జగనన్నకు చెబుదాం (1902) తీసుకుని రావడం జరిగిందని అన్నారు. ఆ క్రమంలో ఈ ఒక్క అర్హత ఉన్న లబ్దిదారులకు పథకాలు అమలు కాకుండా ఉండరాదన్నది ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్రెడ్డి ఆశయం అన్నారు. ఆ నేపథ్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. జూన్ 24 నుంచి 30 వరకు మీ పరిధిలో ఉన్న ప్రతి ఇంటింటి కి వెళ్లి వారికి ప్రభుత్వ పరంగా అందుతున్న పథకాలు వివరాలు నమోదు చేసి, వారి ఫొటో క్యాప్చర్ చేయాలని తెలిపారు. అదే సమయంలో ఇంకా ప్రభుత్వ పరంగా ఏదైనా పథకం అర్హత ఉండి పొంది ఉండక పోతే అందుకు సంబందించిన రికార్డులను సేకరించాలని, వాలంటీర్, గ్రామ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. లబ్ధిదారులకు జనన, మరణ, వివాహ, తదితర ధృవపత్రాలు జారీ తో పాటు, సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తున్న సుమారు 550 పైగా సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. జగనన్న సురక్ష సమయంలో ప్రజలు కోరే 11 రకాల సేవలు ఉచితంగా ఎటువంటి రుసుము వసూలు చెయ్యకుండా అందించాల్సి ఉంటుందని, ప్రజలకు అవగాహన కలుగ చెయ్యాలని అన్నారు. జూలై ఒకటి నుంచి 23 వరకు రోజు విడిచి రోజు మండలంలో ఉన్న గ్రామాలకు చెందిన గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఆ రోజున అర్జి దారులకు ధ్రువ పత్రం అందించడం ద్వారా మెరుగైన పౌర సేవలు అందించి పనితీరు చూపాలని తెలియచేశారు. కలెక్టర్ సమక్షంలో అర్జిదారును నుంచి ధరకాస్తు తీసుకుని ట్యాబ్ ద్వారా నమోదు చెయ్యడం జరిగింది. రేషన్ కార్డు కుటుంబ సభ్యులు విడదీసి విడి విడిగా కార్డు జారీ, సామాజిక భద్రత తదితర అర్జీలను పరిష్కారం చేసేందుకు అవసరమైన డాక్యు మెంట్లు తీసుకుని పరిష్కారం చెయ్యాలని అన్నారు. కలెక్టర్ వెంట రాజమహేంద్రవరం రూరల్ మండల ప్రత్యేక అధికారి , డి టి డబ్ల్యూ వో కె.. జ్యోతి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు .

## పేదలు పట్ల కక్ష పూరితంగా వ్యవహరించడం సరికాదు..

పిఠాపురం,ప్రజాపాలన ప్రతినిధి: తెలుగు దేశం పార్టీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలు లబ్దిదారులకు తక్షణమే అప్పచెప్పాలని పిఠాపురం టౌన్ తెలుగుదేశం పార్టీ వారం రోజులు పాటు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో 3వ రోజు శనివారం చేస్తున్న నాయకులకు మాజీ ఎమ్మెల్యే వర్మ సంఘీభావం తెలిపి మున్సిపాల్ ఆఫీస్ ఎదురుగా మెయిన్ రోడ్ పై ధర్నా నిర్వహించడం జరిగినది. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు చేపట్టిన భూసేకరణలో బారీ కుంభకోణం జరిగిందని, టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను తక్షణమే లబ్దిదారులకు అప్పగించాలని, అదే విధముగా ఇళ్ళ స్థలాలు ఇచ్చిన వారికీ స్థలాలు చూపించాలని డిమాండ్ చేసన్తూ ధర్నా నిర్వహించడం జరిగినది. సాయంత్రందీక్షలో కూర్చున్న నాయకులు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేసి, నాయకులతో కలిసి రోడ్ పై ధర్నా చేసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పేదలు పట్ల కక్ష పూరితంగా వ్యవహరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఖచ్చితంగా రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి టిడిపి శ్రేణులు సంఘీభావం తెలిపారు.

## నరసరావుపేట పట్టణంలో చంద్రబాబు నాయుడు కాలనిలో

# డా.చదలవాడ మినీ మేనిఫెస్టో ప్రచార యాత్ర జోరు

**ప్రతి గడపలోను మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం**

**అభిమానుల పూల వర్షంలో సాగిన యాత్ర**

**చెత్త పనులు,జీ టాక్స్ లు,అవినీతితో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసరావుపేట అభివృద్ధిని పాతాళంలోకి తొక్కారు**

**మునిసిపల్ కమిషనర్లను బలవంతపు సెలవులతో ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయింది**

**పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు కూడా ఇవ్వకుండా దోచుకున్నారు**

**ఇంటి అద్దె,కరెంటు బిల్లులు పోటీ పడుతున్నాయి**

**మీ బిడ్డగా మీ ఇంటికి వచ్చా, ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి**

**మీ ఇంటి పెద్ద కొడుకులా మీ రుణం తీర్చుకుంటా**

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**





పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలోని స్థానిక 01 వార్డు చంద్రబాబు నాయుడు కాలనీలో నరసరావుపేట నియోజక వర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ టీడీపీ ప్రకటించిన మీనీ మేనిఫెస్టోను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించుకుంటూ ప్రచారం చేశారు. ప్రతి గడపలోను మహిళలు మంగళహారతులతో డా.చదల వాడకు ఘన స్వాగతం పలికి పెద్ద కొడుకుల ఆదరించి ఆశీర్వదిం చారు. అభిమానుల జయజయ ధ్వనులు పూల వర్షం నడుము డా.చదలవాడ అరవింద బాబు ప్రచార యాత్ర విజయ యాత్రను తలపించింది. ఈ సందర్భంగా డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.. .చెత్త పనులతో,జీ టాక్సు తో, గోపిరెడ్డి అవినీతి,అక్రమాలతో నరసరావు పేట అభివృద్ధికి మకిలి పడిందని టీడీపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధితో కడిగిపారేంస్తామని డా.చదలవాడ అరవింద బాబు హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ను బలవంతపు సెలవులు పెట్టించి మున్సిపాలిటీ నిధులను గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దోచుకొని నరసరావుపేట పట్టణాన్ని మురికి పేటగా మార్చేశారన్నారు. శ్రీనివాస్ రెడ్డి అవినీతికి హద్దు అదుపు లేకుండా పోయిందని పారిశుద్ధ్య కార్మికుల జీతాలను కూడా దోచుకొని పారిశుద్ధ కార్మికుల పొట్ట కొట్టారని డా.చదలవాడ అరవింద బాబు ఆరోపించారు. నరసరావుపేటలో ప్రతి వార్డులోను డ్రైనేజీ,వర్షపు నీరు పొంగిపొర్లుతూ ఇళ్లలోకి చేరుతూ ప్రజలు డెంగు,మలేరియా వంటి విష జ్వరాల బారిన పడుతున్నారని డా.అరవింద బాబు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పాలనలో కరెంటు బిల్లు ఇంటి అద్దెతో పోటీపడుతూ పేద ప్రజల సంక్షేమ పథకాలను మింగి వేస్తుందని డా.చదలవాడ ఎద్దేవ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలతో పాటు బెస్ట్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎటువంటి కోతలు లేకుండా సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని డా.చదలవాడ అరవింద బాబు ప్రజలకు తెలిపారు. మీ బిడ్డగా మీ ఇంటికి వచ్చా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే పెద్దకొడుకుల ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**టీడీపీ బస్సు యాత్ర విజయవంతానికి ప్రతి ఒక్కరు తరలిరండి**

నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు చైతన్య రథయాత్ర బస్సు యాత్ర ఎక్కడ నుంచి ప్రారంభిం చాలి అనే విషయం పైన సమావేశం నిర్వహించారు. బస్సు యాత్ర ద్వారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో డా.చదల వాడ అరవింద బాబు మాట్లాడుతూ.. టీడీపీ మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించు కుంటూ...వైసీపీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని డా.చదలవాడ అరవింద బాబు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. వైసీపీ గుండాల చేతిలో బాధింపబడిన ప్రజలను గుర్తించి వారికి ధైర్యం చెబుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ప్రజాస్వామ్యబద్ధంగా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించాలన్నారు. గత తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమాన్ని వివరించి అధిక కరెంటు బిల్లుల సాకు చూపి అర్హులకు సంక్షేమ పథకాలు అందకుండా చేసిన జగన్ రెడ్డి మోసాలను ప్రజలకు తెలపాలన్నారు. అక్రమ వెంచర్లు, మట్టి మాఫియా, గుట్కా, మట్కా,డ్రగ్స్ మాఫియా,ఇసుక మాఫియా,అక్రమ రేషన్ బియ్యం తరలింపుతో సహజ వనరులను దోచుకుంటున్న వైసీపీ గుండాల దోపిడిని ప్రజలకు వివరించి స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నిజస్వరూపాన్ని ప్రజల ముందు ఉంచాలన్నారు. మనం చేసే బస్సు యాత్ర వైసీపీ నేతల అవినీతి, అక్రమాలను, దుర్మార్గాలను ప్రజలకు తెలిపే ధర్మయాత్రగా సాగాలన్నారు. బస్సు యాత్రలు చేసి ప్రతి పల్లెలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పల్లె నిద్ర చేసి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నుంచి తరిమికొట్టి శాశ్వత నిద్రపోయే విధంగా చేయాలని డా.చదలవాడ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడియాల రమేష్,బండారుపల్లి విశ్వేశ్వరరావు,మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి,మన్నన్ షరీఫ్,మొండితోక రామారావు,కుమ్మేత కోటిరెడ్డి,కదం నాగజ్యోతి మరియు క్లస్టర్ ఇంఛార్జీలు, బూత్ ఇంఛార్జీలు పాల్గొన్నారు.

## రాజశేఖరరెడ్డి విగ్రహాం పెట్టడం కోసం టిడ్కో ఇళ్లు పంపిణి చేయడం దారుణం - టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల



గుడివాడ : మాజీ మంత్రి, గుడివాడ శాసన సభ్యుడు కొడాలి నాని మైడ్ గేంకు ప్రజలు బలి పశువులు అయరని, మౌళిక వసుతులేని టిడ్కో గృహాలు ప్రారంభించినప్పుటికి ఎందుకు లబ్ధిదారులకు ఇంటి తాళలు ఇవ్వలేదని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు పశ్నించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, శౌంఠి రామకృష్ణ, పొట్లూరి కృష్ణరావులతో కలసి దింట్యాల మాట్లాడుతూ 80శాతం టిడిపి హయ్యంలో పూర్తి చేసిన టిడ్కో గృహాలను రంగులు మార్చి ఎంటు వంటి మౌళిక వసుతులు లేకండా ముఖ్యమంత్రి జగన్తో గృహాల ప్రారంభోత్సవాలు ఏలా చేశారన్నారు. త్రాగునీరు లేకుండా పంపిణి చేయడం వల్ల కొడాలి నాని ట్యాంకర్ల ద్వార నీటిని అందించి అపర భగీదరుడు అనే పేరుకోసం ఇల్లాంటి జీమ్మీకులు అయనకు తెలిసినంత రాష్ట్రంలో ఏ నాయకుడికి తెలియవన్నారు. రాజశేఖరరెడ్డి విగ్రహాం పెట్టాడం కోసం టిడ్కో గృహాల లబ్ధిదారులను మోసం చేశారన్నారు. సియం సభకు వాలంటర్రీలతో వత్తిడి తీసుకు వచ్చి, పెన్షనర్లు, 1సెంటు భూమి లబ్ధిదారులతో మీ గృహ ప్రవేశలు కబ్బట్టి మీ బంధువులను, అడపడుచులను పిలిచుకు రండీ అంటూ వత్తిడి తీసుకువచ్చారన్నారు. నిజంగా లబ్ధిదారులకు డ్రైనేజీ, కరంటు, త్రాగునీరు, పార్కు, పోలీసు స్టేషన్, అరోగ్య అసుపత్రిలు ఉన్నాయాని ప్రశ్నించారు. ఎందుకు కొడాలి నాని ఇంకా ప్రజలను మోసం చేస్తావు. నీ పతనం ప్రారంభమైంది. రావి వెంటకటేశ్వరావు చేతిలో నీ ఓటమిని ప్రజలు ఎప్పుడో నిర్ణంచారన్నారు. ఈ సమావేశంలో నాయకులు షయ్యద్ జబీన్, కంచర్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో ఆగని హింస

(మొదటి పేజీ తరువాయి)

సకాలంలో పోలీసులు వీరిని అడ్డగించడంతో వారి ప్రయత్నం విఫలమైంది. మంత్రి నివాసం నుంచి ఆందోళనకారులను చెద్దరగొట్టేందుకు పోలీసులు పలు మార్లు భాష్ప వాయు గోళాలను ప్రయోగించారు. ఈ ఘటనల్లో ఎవరికి ప్రాణ నష్టం వాటిల్లకపోవడంతో పోలీసులు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలతో నిరాశ్రయులైన వారికి ఇండ్లను నిర్మించేందుకు అవసరమైన స్థలాలను మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ పరిశీలించిన కొద్దిసేపటికే మంత్రి గోడౌన్, నివాసంపై దాడులు జరగడం విశేషం. మణిపూర్‌లో అల్లర్లు, అలజడి నెలకొన్నప్పటి నుంచి రాష్ట్ర మంత్రి నెంచ కిపెన్ అధికార నివాసానికి జూన్ 14 కొందరు నిప్పంటించారు. మరుసటి రోజు కేంద్ర మంత్రి ఆర్‌కే రంజన్ సింగ్ నివాసంపై దాడిచేసిన దుండగలు ఆయన ఇంటిని దగ్ధం చేసేందుకు ప్రయత్నించారు. మణిపూర్‌లో మెయిటీ, కుకీ వర్గాల మధ్య చెలరేగిన అల్లర్లలో ఇప్పటివరకూ వంద మందికి పైగా మరణించగా, పెద్దసంఖ్యలో ఇండ్లు దగ్ధమయ్యాయి. తమకు ఎస్టీ హెూదా కల్పించాలన్న మెయిటీ వర్గీయులు డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ మే 3న గిరిజన సంఘీభావ మార్చ్ జరిగినప్పటి నుంచి అల్లర్లు చెలరేగాయి.

## అధికారంలోకి రాగానే ఒక్క నిమిషంలో..

# లా అండ్ ఆర్డర్ సిట్ రైట్ చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

మీరు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు... ప్రభుత్వమే మీ చుట్టూ తిరిగేలా చేస్తామమని యువనేత అన్నారు. చంద్రబాబు బరయల్ గ్రౌండ్స్‌కు రూ. 52వేల కోట్లు ఖర్చు పెట్టారని తెలిపారు. చర్చి నిర్మాణాలకు టీడీపీ సహాయం చేసిందని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం అన్ని కార్పోరేషన్లలానే క్రిష్టియన్ కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అంటే చట్టాలు అతిక్రమించే వారికి భయమన్నారు. చట్టాలు కొందరికి చుట్టాలుగా మారాయని.. అందరికీ సమానంగా చట్టాలు అమలయ్యేలా చూస్తామని స్పష్టం చేశారు. చర్చిలపైన వైసీపీ జెండాలు ఎగురవేస్తారని.. వ్యతిరేకంగా మాట్లాడితే ఫాస్టర్లను చర్చిల్లోకి రానివ్వరన్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమని.. చంద్రబాబు సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ఒక్క నిమిషంలో లా అండ్ ఆర్డర్ సిట్ రైట్ చేస్తామన్నారు. శాశ్వత మేరేజ్ సర్టిఫికేట్లు ఇస్తామని.. క్రిస్టియన్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి అండగా ఉంటామని తెలిపారు. వైసీపీ నేతలపై వైసీపీ నేతలే దాడులు చేసుకునే విచిత్రమైన పరిస్థితి నెలకొందన్నారు. దాడులు, దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలు, గంజాయి మాఫియాలో నెంబర్ ఒన్‌లో ఉన్నామని లోకేష్ పేర్కొన్నారు.

# ప్రజాభిమానాన్ని చూరగొన్న మెండైన మనిషి ఉప్పాల రాంప్రసాద్...







మచిలీపట్నం జూన్ 24: ప్రజాపాలన వైసీపీ నాయకుడు, మాజీ డి.ఎమ్.సి.ఏ చైర్మన్ ఉప్పాల రాంప్రసాద్ మృతి పెడన నియోజకవర్గానికి, ముఖ్యంగా వైసిపికి తీరని లోటు. జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రారంభించిన నాటి నుంచి ఉప్పాల రాం ప్రసాద్ , ఆ పార్టీకే అంకితమై పెడన నియోజవర్గంలో పార్టీ బలపడటానికి ఎంతగానో కృషి చేశారు . అందరివాడు గా అపార అభిమానాన్ని సంపాదించిన ఉప్పాల రాంప్రసాద్ ఎన్నో కష్టాలను, అవమానాలను భరించారు. ఎప్పటికైనా పెడన నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి పెడన నియోజకవర్గానికి ఎంతగానో అభివృద్ధి చేయాలని ఆశించారు. రాంప్రసాద్ పట్టుదల, నిబద్ధత ,కష్టపడే మనస్తత్వాన్ని గ్రహించి జగన్ రాంప్రసాద్ ను ఎంతగానో అభిమానించేవారు .తెలుగుదేశం ప్రభుత్వం లో వ్యాపార వ్యక్తి అయిన ఉప్పాల రాంప్రసాద్ ను ఎన్నో విధాలుగా ఇబ్బంది పాలు చేశారు. అయినా ఆయన ఎక్కడా టిడిపికి తలవంచలేదు. నిబద్ధతతో, ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్న ధీశాలి. చివరకు రాంప్రసాద్ ను జైలుకు కూడా పంపారు. 3 నెలలు జైలు శిక్ష అనుభవించారు. పలు రాజకీయ కారణాల వల్ల ఉప్పాల రాంప్రసాద్ కు మంచి భవిష్యత్తు కలిగించాలి అన్న ఉద్దేశంతో జగన్మోహన రెడ్డి ఉప్పాల రాంప్రసాద్ ను కైకలూరు నియోజకవర్గం నుండి అభ్యర్థిగా పోటీ చేయించారు. అధినాయకుడి మాట శిరసా వహించి రాంప్రసాద్ కైకలూరు నుంచి పోటీ చేసి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికలలో ఉప్పాల రాంప్రసాద్ కు పెడన నియోజకవర్గ నుండి పోటీ చేసే అవకాశం వస్తుందని అందరూ ఆశించారు. ఆ ఎన్నికలకు కూడా పెడన నుంచి పోటీ చేయడానికి ఉప్పాల రాంప్రసాద్ కు అవకాశం రాలేదు. అయినా పార్టీ కి కట్టుబడి జోగి రమేష్ కి మద్దతు పలికి ఆయన విజయం కోసం కృషి చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నియోజకవర్గం లో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో వైసిపి తరఫున తన అభ్యర్థినే ఉప్పాల గెలిపించుకున్నారు. అలాగే పెడన మున్సిపాలిటీకి హోరాహోరీగా జరిగిన చైర్మన్ ఎన్నికల్లో వైసిపి మైనారిటీలో ఉండగా తన చాతుర్యంతో ఉప్పాల రాంప్రసాద్ వైసిపి అభ్యర్థి నే చైర్మన్ గా నిలబెట్టిన ధీశాలి. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్, ఉప్పాల రాంప్రసాద్ సేవలను గుర్తుంచుకొని జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికకు రాంప్రసాద్ కోడలు హారిక ను చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ పెడన వైసిపి కోసం అహరహం కృషి చేస్తున్న ఉప్పాల రాంప్రసాద్ కుమారుడు ఉప్పాల రమేష్ (రాము ) అంటే జగన్ కు ఒక ప్రత్యేక అభిమానం. అందుకు కారణం ఆ కుటుంబం పార్టీకి కట్టుబడి ఉండి పని చేయటమే కారణం. రాంప్రసాద్ అనారోగ్యంతో మృతిచెందగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెడన మండలం లోని తన స్వగ్రామానికి స్వయంగా వచ్చి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చి నేను ఉన్నాను , అంటూ ఇచ్చిన భరోసా రాంప్రసాద్ కుటుంబం పట్ల జగన్ కి ఉన్న అచంచలమైన అభిమానాన్ని చాటి చెబుతుంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో అయినా పెడన నియోజకవర్గం కి ఉప్పాల రాముని గాని భార్య హారికను గాని పోటీ చేయడానికి అవకాశం కల్పిస్తారు అన్న ఆశతో నియోజవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు. నీతి, నిజాయితీ అంకితభావం, సేవాలక్ష్యం, దానగుణం ఉన్న ఉప్పాల రామ్ ప్రసాద్ మరణం, పెడన నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. అలాంటి మహనీయుడిని,పెద్ద దిక్కును కోల్పోవడం వై.సి.పి. పార్టీ కి తీరని లోటని చెప్పొచ్చు. ఉప్పాల రామ్ ప్రసాద్ ప్రేమ, అభిమానం, ఆదరణ, ఆప్యాయత నిండిన మెండైన మనిషి. అందుకే పార్టీలకు అతీతంగా వీరి మరణ వార్త తెలిసిన వెంటనే వీరి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, ఉప్పాల రాంప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అధికారులు, అనధికారులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు వీరి కుటుంబాన్ని పరామర్శించారు. వీరి కుటుంబ సభ్యులు రాంప్రసాద్ దశ దిన కర్మ ,అన్న సమారాధన, ఈ నెల 29 న పెడన మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తారు.

## జగనన్న సురక్షపై అవగాహన కల్పించాలి



నరసాపురం, జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష విధివిధానాలపై రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు జారీచేసే విషయంలో అధికారులు అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలు సంతృప్తి చెందేవిధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు అందించాలని ప్రజలకు ఉపయోగపడే11 సర్వీసు లకు ఏవిధమైన చార్జీలు లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నరసాపురం, మొగల్తూరు మండలాల స్మశానవాటికలకు సంబంధించి స్థల సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని కొత్తగా ఇళ్ళ స్థలాలను దరఖాస్తు చేసుకున్న వారికి 90 రోజుల వ్యవధిలోగా ఇళ్ళ పట్టాలను జారీ చేయాలని ఆయన రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు జి అనితాకుమారి, సయ్యద్ మౌలానా ఫాజిల్, డిప్యూటీ తహసిల్దార్ దేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి



భీమవరం, జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) : విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని డాక్టర్ సిఎస్ఎన్ కాలేజీలో ఫార్మసీ మూడో ఏడాది చదువుతున్న విద్యార్థులు టి శ్యాముల్, ఎన్ రాములు ఈనెల 22వ తేదీన గుంటూరులో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నిర్వహించిన క్విజ్ పోటీలలో తృతీయ బహుమతిని, 50 వేల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఈ విద్యార్థులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నాలెడ్జ్ పెంచుకునేందుకు ఇటువంటి క్విజ్ పోటీలలో పాల్గొనాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం స్కిల్ డెవలప్మెంట్ కూడా ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి విద్యార్థి ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాలని ఇంటర్వ్యూలలో ప్రతిభను కనబర్చడానికి విద్యార్థులకు ఇంగ్లీష్ చాలా అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ చీడే సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ పెమ్మాడి రఘువీర వర్మ, వైస్ ప్రిన్సిపల్ కే. దుర్గాప్రసాద్, గెడ్డం భాస్కరరావులు పాల్గొన్నారు.

## పట్టణంలో మౌలిక సుభాషితులు కల్పించండి

### సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో మౌలిక వసతులు కల్పించండి సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం నరసరావుపేట పట్టణంలో మౌలిక కల్పించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ కి మెమోరాన్ని ఇవ్వడం జరిగింది ప్రధానంగా వర్షాకాలం కారణంగా ఎక్కడ డ్రైనేజీ అక్కడే ఎక్కడ మురికి అక్కడే నిలిచిపోయిందని మరియు కాలువలు అధ్వానం ఉన్నాయని అంతేకాకుండా వర్షం పడితే అక్కడ నీరు అక్కడే రోడ్లు పైన నిల్వ ఉంటుందని వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ చాలా అస్తవ్యస్త వ్యవస్థగా ఉందని పట్నంలో ఎక్కడ చెత్తాచెదారం అక్కడే విలయతను చేస్తుందని ఆయన అన్నారు కరెంటు రోడ్లు వార్డులలో మౌలిక వసతులు కల్పించాలని మరియు కలవట్లు నిర్మాణం చేయాలి స్టేడియం దగ్గర బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలి పట్నంలో ఉన్న ప్రధాన రహదారులు మొత్తాన్ని కూడా విస్తరింప చేయాలి సిపిఐ డిమాండ్ చేస్తూ ఈరోజు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కమిషనర్ గారికి మెమోరాన్ని ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వైదన వెంకట అధ్యక్షత వహించగా సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ఎస్కే చిన్న జాను సైదా నాగేశ్వరావు రసూలు కిరణం రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం సహించేది లేదు: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు కచ్చితంగా కష్టపడి పని చేయాల్సిందేనని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం భీమవరం నియోజకవర్గంలో జరుగుతున్న ఆర్ అండ్ బి శాఖ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ అధికారుల పనితీరు సక్రమంగా లేదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని దీనిలో భాగంగా ఆర్ అండ్ బి శాఖ నుండి కూడా పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడం జరిగిందని ఆనిధులతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. కొన్నిచోట్ల మరమ్మతులు చేయడంతో పాటు మరికొన్నిచోట్ల కొత్త రోడ్లు వేయడం కూడా జరిగిందని, జరుగుతుందని అన్నారు. అయితే అధికారులు పనులను వేగవంతం చేయడంలో ఎక్కడైనా నిర్లక్ష్యంవహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఒక ప్రక్క ఆర్ అండ్ బి శాఖ, మరోపక్క పంచాయతీరాజ్ శాఖ నిధులతో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు రోడ్లను పట్టించుకోలేదని తమ ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని అభివృద్ధి అంటే వైసీపీ ప్రభుత్వమేనని ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని దీనిలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో, పట్టణంలో సిసి రోడ్లను నిర్మించామని, ప్రస్తుతం మరిన్ని రోడ్లను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. అభివృద్ధి పనులు పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి అటు ప్రజల్లోనూ, ఇటు ప్రభుత్వంలోనూ మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు, డిఈ రమణ, జేఈ మూర్తి పాల్గొన్నారు.

## రైతు భరోసా సేవలపై అవగాహన కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 24: ఖాజీపాలెం గ్రామపంచాయతీ పరిధిలో పంట సాగుదారుల హక్కు పత్రం CCRC మరియు రైతు భరోసా సేవలపై అవగాహన కార్యక్రమం వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుంతం అనూష ప్రసన్నరాజు, మండల తహసిల్దార్ కవిత మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు అశ్విని రెడ్డి సొసైటీ చైర్మన్ దేవేందర్ రాజు వ్యవసాయ శాఖ అధికారి గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు రైతులు మరియు కౌలుదారులు పాల్గొనడం జరిగింది అలాగే రైతుల సందేహాలను అడిగి తెలుసుకుని నివృత్తి చేయడం జరిగినది.

## మైనారిటీలకు అండ దండా, టిడిపి నే... మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం జూన్ 24: ప్రజాపాలన మైనారిటీలకు అండ, దండా గా నిలిచేది తెలుగుదేశం పార్టీయేనని, మాజీ మంత్రి టీడీపీ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు : కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, మాజీ మండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్ కలసి మైనార్టీ సమావేశంలో ముఖ్య అతిధి గా కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. కృష్ణాజిల్లా మైనారిటీ సదస్సు మచిలీపట్నంలో జులై మూడో తారీఖున నిర్వహించడం జరుగుతుందన్నారు . ఈ సమావేశానికి పెద్ద ఎత్తున జిల్లాలోని మైనార్టీలు తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.రాష్ట్రంలో మైనార్టీలకు అండగా నాడు నేడు తెలుగుదేశం పార్టీ యే ఉందని , వైసీపీ ప్రభుత్వం అసత్యమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత మైనారిటీలను పూర్తిగా విస్మరించిందన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం మైనార్టీలను అన్ని విధాలుగా అణిచివేతకు గురిచేసిందన్నారు. మైనారిటీలను, మైనారిటీ ఆస్తులను అడ్డగోలుగా దోచుకుందన్నారు. ప్రభుత్వం రాక్షసత్వాన్ని భరించలేక కెమెరాల సాక్షిగా రాష్ట్ర ప్రజల అందరు చూసేలా కుటుంబాలతో సహా మైనార్టీ సోదరులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అయ్యినప్పటికీ ఈ ప్రభు త్వానికి ఇసుమంతైనా జాలి, దయ లేవని ఇంకా వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. మైనారిటీలకు అండగా నిలిచినా పాపన పోలేని ప్రభుత్వంగా జగన్ ప్రభుత్వం నిలిచిందన్నారు అభివృద్ధిలోనైనా సంక్షేమంలోనైనా తెలుగుదేశంపార్టీకి సాటి లేదని రవీంద్ర అన్నారు.తెలుగుదేశం హయాంలో ఒక్క మైనారిటీ మీద కూడా దాడి జరగకుండా శాంతి భద్రతలను కాపాడిందన్నారు. అందుకే ఈ ప్రభుత్వాన్ని మైనారిటీలంతా ఏకమై వచ్చే ఎన్నికలల్లో రాష్ట్రం నుండి తరిమికొట్టాలని కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు .మాజీ మండలి చైర్మన్ అహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ..గత నాలుగు సంవత్సరాలుగా మైనారిటీలు పడుతున్న ఇబ్బందులు, సమస్యలు పై మైనార్టీలకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మైనారిటీలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాలన్నారు. భవిష్యత్తులో మైనార్టీలకు అండగా ఉండే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దిశగా మైనార్టీలను సన్నద్ధం చేసేందుకు సమాయత్తం అవుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 50 శాతం సబ్సిడీతో 45 లక్షల మందికి మైనారిటీలకు 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కార్పొరేషన్ ద్వారా అందించిందన్నారు . ఈ కార్యాక్రమంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాజ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్, అజీమ్, ఫయుం, మీర్జా అబ్బాస్,మొహమ్మద్ రెహమద్ అలీ, బాజాని, ఆరిఫ్, సలీం మరియు పార్లమెంట్ మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఉంటూ.. వారి కష్టాలు వింటూ "మార్నింగ్ టీ విత్ నల్లపాటి" 4వ రోజు పర్యటన



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి. )తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) నరసరావుపేటలో చేపట్టిన "మార్నింగ్ టీ విత్ నల్లపాటి" 4 వ రోజు కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుండి విశేష స్పందన లభించింది. శుక్రవారం ఉదయం పట్టణంలోని అరండల పేటలోని ఏంజెల్ టాకీస్ రోడ్లు లో నల్లపాటి రాము పర్యటించారు. స్థానికులతో కలిసి టీ దుకాణం వద్ద టీ తాగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీలోని పథకాలను వారికి తెలియజేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నల్లపాటి రాము మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దోపిడీ చేస్తుందని అన్నారు పెరిగాయని పెట్రోల్ డీజిల్ విపరీతంగా పెరిగిందని అన్నారు గ్యాస్ గ్యాస్ బండ 1 250 రూపాయలు పెంచు అమ్ముతున్నారని అన్నారు. 2024 రానున్న ఎనకలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో . ఇచ్చారని అన్నారు ప్రతి ఇంటికి మహిళలకు 1500 రూపాయలు ప్రతి నెల అందిస్తారని తెలిపారు స్కూల్లో చదువుతున్న ప్రతి పిల్లవానికి 15 వేల రూపాయలు చొప్పున అందిస్తామని తెలిపారు ప్రతి రైతుకు సంవత్సరానికి చొప్పున రైతులకు అందించి వారిని ఆదుకుంటామని తెలిపారు ప్రాణమైన ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని అందరూ చంద్రబాబునాయుడు కి మద్దతు పలకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, మాజీ కౌన్సిలర్ గడ్డం కరీముల్లా, పొన్నగంటి కృష్ణ, తాళ్లూరి రాజేంద్ర, అరబోలు శివ, అరబోలు దుర్గారావు, పెనుబాకుల వెంకట్రావు, మాజీ వార్డ్ ప్రెసిడెంట్ షేక్ మీరావలి, షేక్ మస్తాను, పట్టణ ఐటీడీపీ సెక్రటరీ పటాన్ నజీర్, ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరికల రాయప్ప, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని నారాయణ విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలి: ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్




కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి: కర్నూల్ నగరంలోని నారాయణ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి పాఠశాల ఆవరణలో బుక్స్ యూనిఫామ్ అమ్ముతూ నిబంధనలను ఉల్లంఘించిన నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఐ ఏ స్ ఏ) ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీలో ఉన్న నారాయణ పాఠశాలలో స్టోర్ రూమ్ లో ఉన్న బుక్స్ ని బయటకు తీసుకొచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలు తల్లిదండ్రుల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకొనే విధంగా టెస్ట్ బుక్స్ కాకుండా నోటుబుక్స్ యూనిఫామ్ పేరుతో వేలకు వేల రూపాయలు తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధిక స్థాయిలో ఫీజులు వసూలు చేస్తూ ఫీజుల దోపిడీకి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టారని అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రానున్న కాలంలో అధికారులపై కూడా ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి నాగార్జున నగర అధ్యక్షులు పెద్దయ్య నాయకులు సాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనితోక జగన్మోహన్ రావు



వీరులపాడు జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి మండ లంలోని పొన్నవరం గ్రామంలో గడపగడపకు మన ప్ర భుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ప థకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో కొనసాగిన నాలుగేళ్ల పాలనలో ప్రతి పే దవాడికి ప్రయోజనం కలిగేలా నూరు శాతం హామీల ను అమలు చేశారని తెలిపారు. కులం, మతం, ప్రాం తం, పార్టీ భేదం లేకుండా సీఎం జగన్ చేస్తున్న పాలన అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, జడ్పిటిసి అ మర్లపూడి కీర్తి సౌజన్య, మండల కన్వీనర్ ఆవుల ర మేష్ బాబు, అచ్చయ్య,ఆకుల తిరుపతిరావు, నంది గాం అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు

### ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానును మర్యాదపూర్వకంగా కలిసిన ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు



జగ్గయ్యపేట జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణా నికిట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి ఎస్సై గా నూతనంగా ని యమి తులైన ఆర్.శ్రీనివాసరావు శనివారం నాడు రాష్ట్ర ప్ర భుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉద యభానుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా చెరువు బజార్ పర్యటనలో ఉన్న ఉదయ భానుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఆయనకు అభినందనలు తెలియజేసిన ఉ దయభాను మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపో తున్న ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏ ర్పాటు చేయాలని తాను గత కొంతకాలంగా ఉన్నతా ధికారులకు సిఫార్సు చేస్తూ వచ్చానని ఎట్టకేలకు ట్రా ఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం హర్షనియమని అన్నారు. ట్రాఫిక్ అతిగా ఉన్న కుడలి లో నిరంతరం ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటుచేసి వాహనదారులకు ప్ర జలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారునకు అందజేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 24 ప్రజా పాలన ప్రతినిధి: నియో జకవర్గ పరిధిలో వత్సవాయి మండలం మంగోల్లు గ్రా మానికి చెందిన అప్పనబోయిన విజయ్ కుమార్ ప్ర మాదవశాత్తు ఎన్ఎస్పి కెనాల్ లో పడి మృతి చెందా రు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను దృష్టికి తీ సుకురావడంతో తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడి ముఖ్యమం త్రి సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయల ఆ ర్థిక సహాయాన్ని మంజూరు చేయించి ఆ చెక్కును ల బ్ధిదారునకు అందజేశారుఈ కార్యక్రమంలో మంగోలు గ్రామ నాయకులు అన్నెపాకనరసింహారావు,సామినేని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సర్కారుపై సమరానికి సై!

## పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్

## బినామీ కంపెనీలతో వేలకోట్ల దోపిడీకి పాల్పడుతున్న జగన్

## సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ కు టిడిపి మద్దతు



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు లిగౌ శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిలి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో... సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న అధ్యక్షతన జరిగిన విద్యుత్ చార్జీలు పెంపుకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి టిడిపి నేత కదిరికోట ఆదెన్న పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి లూటీ,అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై.. రూ.57,188 కోట్లు బారాలు మోపారని, టారీఫుల కుదింపు, స్లాబుల మార్పు, ఫిక్స్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, అదనపు డిపాజిట్ల రూపంలో... నాలుగేళ్ల పాలనలో.. తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచిన ఘనత జగన్ కు దక్కిందన్నారు. జగన్ పాలనలో... కరెంటు తీగలు పట్టుకుంటే కాదు, కరెంటు బిల్లులు పట్టుకుంటే షాక్ తగులుతుందన్నారు. అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ శిరిడి సాయి ఎలక్ట్రికల్ వద్ద 60000 ధర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు 1,30,000 లకు కొంటూ వేలకోట్ల దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు, ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 2014 లో..22.5 మి. యూనిట్ల విద్యుత్ లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్థానం మొదలైతే నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2014 లో 9.529 మెగావాట్ల సామర్థ్యాన్ని 2018 నాటికి 19.080 మెగావాట్లకు పెంచి జగన్ రెడ్డికి మిగులు విద్యుత్ అందించిన ఘనత చంద్రబాబు దన్నారు. 73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే చంద్రబాబు నాయుడు ఒక్కరే తన హాయంలో...15 వేల మెగావాట్ల విద్యుత్ను ఉత్పత్తి చేశాడని తెలిపారు. జగన్ రెడ్డి హిందూజా కంపెనీకి బకాయిలు చెల్లించేందుకు రూ.2,834 కోట్లు అప్పులు తెచ్చారని, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు రూ.36,261 కోట్లు, ఏడుసార్లు పెంచిన విద్యుత్ చార్జీలు రూ.18,093 కోట్లు భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపడం సరి కాదన్నారు. మోటార్లకు మీటర్లు బిగించి రైతులకు ఉరితాళ్లు గా మార్చిన జగన్ సర్కార్ పై సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్లో ఉన్న పాఠ్య పుస్తకాలను వెంటనే ఇవ్వాలి



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి :అనంతరం స్థానిక ఆధుని పట్టణంలో హార్స్ అండ్ సైన్స్ కళాశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీ డీ స్ ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైనాయి కావున పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి, పాఠ్యపుస్తకాలు పూర్తి స్థాయిలో అందలేదు 60%మంది విద్యార్థులకు మాత్రమే అందాయి మిగతా 40% మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పూర్తి స్థాయిలో అందలేదు కావున ప్రతి ఒక విద్యార్థికి ప్రతి ఒక్క సబ్జెక్టు పుస్తకాలు పూర్తి స్థాయిలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. అలాగే లిప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి సొంత భవనాలు లేక విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్న పరిస్థితి కనపడుతున్నది తక్షణమే ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులకు అన్ని రకాలైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ ( పిడిఎస్ఓ) కోరడమైనది ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు అశోక్ వెంకటేష్ నవీన్ ఇస్మాయిల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## దళిత యువతిని ప్రేమించి మోసం చేసిన ప్రియుడు



యెమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి :కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన దళిత మహిళ ఇందిరా అను అమ్మాయిని నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన చాకలి రాఘవేంద్ర గత రెండు సంవత్సరాలుగా ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి అమ్మాయిని లోబర్చుకున్నాడు. తీరా పెళ్లి చేసుకోమంటే మా తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని తప్పించుకు తిరుగుతున్న ప్రియుడు రాఘవేంద్ర పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి శనివారం డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే ఎమ్మిగనూరు పట్టణంలోని ఒక ప్రయివేటు హాస్పిటల్లో నర్సుగా పనిచేస్తున్న బాధితురాలితో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న రాఘవేంద్ర పరిచయం చేసుకుని ప్రేమిస్తున్నాని ఆమె వెంటపడి ప్రేమించేలా చేసుకున్నాడు. ప్రేమ పేరుతో షికార్లకు తిప్పి, మాయ మాటలు చెప్పి, పెళ్లి చేసుకుంటానని శారీరకంగా లోబర్చుకున్నాడని ఆమె ఆరోపించారు. పెళ్లి చేసుకుందామని రాఘవేంద్రను బాధితురాలు అడుగుతుంటే, ఇంట్లో ఆడపిల్ల పెళ్లిఅయ్యాక చేసుకుందామని చెబుతూ వచ్చాడని ఆమె తెలిపారు. ఆడపిల్ల పెళ్లి అయిపోయాక పెళ్లి చేసుకుందామని బాధితురాలు రాఘవేంద్రను ఒత్తడి చేయగా మా తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని చెప్పి రాఘవేంద్ర ముఖం చాటేసి తిరుగుతున్నాడని ఆమె తెలిపారు. గత ఐదు నెలల నుండి కనిపించకుండా రాఘవేంద్ర తిరుగుతున్నాడని, అతనిపై ఎమ్మిగనూరు పట్టణ పోలీసు స్టేషన్ లో, స్పందనలో జిల్లా ఎస్పీ కి బాధితురాలు ఫిర్యాదు చేసిన రాఘవేంద్రను పట్టుకురాలేదని అతనిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆమె అన్నారు. ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ చుట్టూ గత ఐదు నెలలుగా తిరుగుతున్న పోలీసులు తనకు న్యాయం చేయలేదని, ప్రియుడు జాడను కనుగొనలేదని చేసేదిలేక బాధితురాలు న్యాయం కోసం ప్రియుడు రాఘవేంద్ర ఇంటి ముందు శనివారం బైఠాయించినదని, తనకు న్యాయం జరిగే వరకు ఇంటి ముందునుంచి కదిలే ప్రసక్తే లేదని బాధితురాలు అన్నట్లు ఆమె తెలిపారు. బాధితురాలు చేస్తున్న న్యాయపోరాటానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక ఎమ్మిగనూరు కమిటీ సభ్యులు భారతమ్మ ఎలీషమ్మ, ఈరమ్మ తదితరులు మద్దతు తెలుపుతూ అండగా నిలిచారని పట్నం రాజేశ్వరి తెలిపారు.

## పథకాల అర్హులను గుర్తించాలి



మంత్రాలయం ప్రజాపాలన ప్రతినిధి :కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజవర్గంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించాలని ఎంపిడిఓ మణిమంజరి అధికారులకు నిశ నిర్దేశం చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్షపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టివిలో లైవ్ ద్వారా ఇచ్చిన సూచనలు వినిపించారు. అనంతరం ఆమె మాట్లాడారు. జగనన్న సురక్ష ద్వారా మండల స్థాయి అధికారులతో కలిసి సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, గృహసారథులు జూన్ 24 నుంచి ప్రతి ఇంటికీ వెళ్లాలని తెలిపారు. సంక్షేమ పథకాలకు రాజకీయాలకు, కులమతాలకు, వివక్ష చూపకుండా అర్హులను గుర్తించాలని, ఏ సంక్షేమ పథకాలు పొందారో వివరించాలని చెప్పారు. అనర్హులుగా ఎందుకు గుర్తించారో గుర్తించి దరఖాస్తుదారులకు తెలిపి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు ఉండాలని సూచించారు. సమస్య ఏ శాఖ అధికారి పరిధిలో ఉందో గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. జనన, మరణ, వివాహ,కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలనికోరారు. తహశీల్దార్ చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షులు పులికుక్క రాఘవేంద్ర, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీలోకి భారీగా చేరికలు



జగ్గయ్యపేట జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి వైసీపీలోకి చేరుతున్నారని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభా ను తెలిపారు చిల్లకల్లు గ్రామం బీసీ కాలనీకి చెందిన గుంజా బిక్షం,గుంజ నరసింహారావు,గుంజ పుల్లారా వు,పల్లపు నరసింహారాజు ప్రతిపక్ష టిడిపిని వీడి అధి కారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ప్రభుత్వవిప్ సామి నేని ఉదయభాను సమక్షంలో పార్టీలోకి .చేరారు వారి కి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఈ కా ర్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజ య శేఖర్,రూపన పుల్లయ్య,మాతంగి నాగబాబు, ఉ త్తపళ్ళ వెంకటేశ్వర్లు,గుంజ తిరుపతిరావు తదితరు లు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యాలయంలో ఏఐకేఎస్ సమావేశం




పత్తికొండ ప్రజాపాలన ప్రతినిధి :పత్తికొండ నియోజకవర్గం రెవిన్యూ డివిజనల్ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో సిపిఐ కార్యాలయంలో ఏఐకేఎస్ నియోజకవర్గం సమావేశాన్ని 24వ తేదీ శనివారం నిర్వహించారు. రైతు సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు పెద్దముని ఆధ్వర్యంలో ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఆఫీస్ బేరాల సమావేశంలో రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కారన్న పెద్ద ఈరన్న రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజా సాహెబ్, కవులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, తాలూకా ఆఫీస్ బేరర్లు ఉమాపతి వెంకట్రాంరెడ్డి ఈరన్న నాగిరెడ్డి నరసింహులు పాల్గొన్నారు. సమావేశంలో ఏఐకేఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందించాలని, రైతులను చైతన్యపరిచి దశలవారీగా ఉద్యమాలు చేయాలని, రైతులను సమీకరించి జూలై మూడవ తేదీన అన్ని గ్రామాలలో అన్ని గ్రామ సచివాలయాలలో మెమొరాండం సమర్పిస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ, రైతులను చైతన్య పరిచి, దశలవారికి ఉద్యమాలు చేస్తామన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.50 లక్షల వి లువ గల చెక్కులను లబ్ధిదారులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ రాష్ట్రంలో ప్రజల వైద్యారోగ్యానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్తిస్తూ వి ప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. రా ష్ట్రంలో 108, 104 నూతన వాహనాలను ప్రవేశపెట్ట డంతో పాటు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని కూడా వై యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చే స్తుం దన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండి మ ల్లికార్జునరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, గుడివాడ సాం బ శివరావు, నెలకుదిటి శివ నాగేశ్వరరావు, మార్త శ్రీనివా సరావు, మంగళంపూడి కోటి బాబు తదితరులు పా ల్గొన్నారు



# బ్రో' టీజర్ కి ముహూర్తం ఫిక్స్ అయిందా ?



పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ లు తొలిసారిగా కలిసి నటిస్తున్న లేటెస్ట్ మూవీ బ్రో. తమిళ హిట్ మూవీ వినోదయ సిత్తమ్ కి రీమేక్ గా రూపొందుతోన్న ఈ ఫాంటసీ యాక్షన్ మూవీని సముద్రఖని తెరకెక్కిస్తుండగా దీనిని గ్రాండ్ లెవెల్లో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న బ్రో లో ప్రియా ప్రకాష్ వారియర్, కేతిక శర్మ, తనికెళ్ళ భరణి, రాజా చెంబోలు, రోహిణి, సుబ్బరాజు తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఆల్మోస్ట్ షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ మూవీ నుండి ఇప్పటికే రిలీజ్ అయిన పవన్, సాయి తేజ్ ల ఫస్ట్ లుక్ పోస్టర్స్ తో పాటు మోషన్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి. అయితే విషయం ఏమిటంటే, బ్రో ఫస్ట్ లుక్ టీజర్ ని మరొక రెండు లేదా మూడు రోజుల్లో ఆడియన్స్ ముందుకి తీసుకువచ్చేందుకు మేకర్స్ సిద్ధమయ్యారని, దానికి సంబంధించి నేడు ఒక అప్ డేట్ కూడా రానుందని తెలుస్తోంది. కాగా ఈ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి జులై 28న గ్రాండ్ లెవెల్లో విడుదల చేయనున్నారు.

# ఆర్ యు రెడీ అంటున్న బాహుబలి భామ..!



బాహుబలి సినిమా లో ఇరుక్కుపో సాంగ్ తో పాపులర్ అయిన నోరా ఫతేహి బాలీవుడ్ లో వరుస అవకాశాల తో అదరగొట్టేస్తుంది. స్పెషల్ సాంగ్స్ కి పర్ఫెక్ట్ ఆప్షన్ గా అమ్మడు బీ టౌన్ ఆడియన్స్ ని అలరిస్తుంది. సినిమా ల్లోనే కాదు మ్యూజిక్ వీడియోస్ తో కూడా ప్రేక్షకులను అలరిస్తుంది. పర్ఫెక్ట్ హీరోయిన్ మెటీరియల్ అయిన నోరా కేవలం స్పెషల్ సాంగ్స్ కే పరిమితం అవడం అన్ లక్కీ అనిపిస్తున్నా ఆ సాంగ్స్ తోనే అమ్మడు రచ్చ రంబోలా చేస్తుంది. ఈమధ్య కాలం లో స్పెషల్ సాంగ్స్ తో నోరా ఫతేహి తెచ్చుకున్న క్రేజ్ మరే హీరోయిన్ తెచ్చుకోలేద ని చెప్పొచ్చు. ఇక లేటెస్ట్ గా మరో మ్యూజిక్ వీడియో తో ప్రేక్షకుల ను అలరించడానికి సిద్ధమైంది నోరా ఫతేహి. ఆర్ యు రెడీ అంటూ సెక్సీ ఇన్ మై డ్రెస్ అనే సంగ్ తో అమ్మడు ఒక మ్యూజిక్ వీడియో చేసింది. బ్లాక్ అండ్ బోల్ లుక్స్ తో గ్లామర్ షో అంటే ఇదే అనిపించేలా నోరా హాట్ ట్రీట్ అందిస్తుంది. ముఖ్యంగా తన పరువాల వల్లో ఆడియన్స్ చిక్కుకునేలా అమ్మడు చేస్తున్న స్కిన్ షో ఎంతటి వారినైనా సరే డిస్టర్బ్ చేస్తుంది. నోరా ఫతేహి సెక్సీ ఇన్ మై డ్రెస్ అనే మ్యూజిక్ వీడియో ని తన యూట్యూబ్ ఛానెల్ లో రిలీజ్ చేస్తుంది. అయితే దీని కి ప్రమోషన్ గా అమ్మడు ఆ సాంగ్ లోని స్టిల్స్ ని సోషల్ మీడియా లో షేర్ చేసింది. ఒకటి బ్లాక్ డ్రెస్ లో అమ్మడు టాప్ లేపే అందాల తో దుమ్ముదులిపేయగా సెక్సీ ఇన్ మై డ్రెస్ పోస్టర్ లో రెడ్ డ్రెస్ లో నోరా ఫతేహి హాట్ క్వీన్ గా దర్శనమిచ్చింది. ఈ మ్యూజిక్ వీడియో తో నోరా మరోసారి యూట్యూబ్ ని షేక్ చేయడం పక్కా అని చెప్పొచ్చు. నోరా సోషల్ మీడియా లో షేర్ చేసిన ఫోటోస్ చూసి నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. రెడ్ వైన్ లా ఉన్నావని.. ఎప్పుడూ యూనిక్ లుక్స్ తో అలరిస్తావంటూ రకరకాల కామెంట్స్ తో అమ్మడి ఇన్ బాక్స్ నింపేస్తున్నారు. మరి నోరా చేస్తున్న ఈ మ్యూజిక్ వీడియో ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటుందో చూడాలి. బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోల కు క్రేజ్ ఎక్కువ. అక్కడ అందాల భామలంతా కూడా సినిమాల తో సంబంధం లేకుండా మ్యూజిక్ వీడియోస్ తో అలరిస్తారు. నోరా కూడా ఈ ప్రయత్నాల్లో ఎంత వరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# సూపర్ రెస్పాన్స్ తో దూసుకు పోతున్న నిఖిల్ "స్పై" ట్రైలర్!




టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ వరుస ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ తో దూసుకు పోతున్నాడు. నిఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ స్పై యాక్షన్ థ్రిల్లర్ SPY మూవీ జూన్ 29, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో విడుదల కి సిద్ధం అవుతోంది. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. నిన్న రిలీజైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. ట్రైలర్ కు యూ ట్యూబ్ లో ట్రిమెండస్ రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకూ 10 మిలియన్స్ కి పైగా వ్యూస్ ను సొంతం చేసుకుంది. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బీ హెచ్ దర్శకుడు గా వ్యవహరిస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం U/A సర్టిఫికెట్ పొందింది. ఈ చిత్రంలో ఐశ్వర్యా మీనన్ కథానాయికగా నటించింది. ఆర్యన్ రాజేష్, సన్యా ఠాకూర్, మకరంద్ దేశ్‌పాండే, అభినవ్ గోమతం మరియు ఇతరులు సహాయక పాత్రలు పోషించారు. కె రాజశేఖర్ రెడ్డి ఈ చిత్రానికి కథ అందించడమే కాకుండా నిర్మించారు. శ్రీచరణ్ పాకాల, విశాల్ చంద్రశేఖర్ స్వరాలు సమకూర్చారు.

# 2024 సమ్మర్..ఆ నలుగురిది సమరమే!




2023 సమ్మర్ కాస్త చప్పగానే సాగింది. రెండు..మూడు సినిమాలు మినహా బాక్సాఫీస్ ని షేక్ చేసిన స్ట్రెయిట్ సినిమాలేతే లేవు. బరిలో స్టార్ హీరోలు కూడా లేకపోవడంతో! సమ్మర్ అంత కిక్ ఇవ్వలేదన చెప్పాలి. మాలీవుడ్ కంటెంట్ టాలీవుడ్ ని ఏలిందనొచ్చు. ఇక తదుపరి లైనప్ జులై నుంచి దసరా వరకూ కొన్ని సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. అటుపై క్రిస్మస్..సంక్రాంతి టార్గెట్ గా మరికొన్ని చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఇక 2024 సమ్మర్ మాత్రం రసవత్తరంగానే కనిపిస్తుంది. అగ్ర హీరోలంతా క్యూలో కనిపిస్తున్నారు. ఓ సారి వాటి లైనప్ చూస్తే..యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య 'దేవర' తెరెక్కుతోన్న సంగతి తెలిసిందే. నవంబర్ లోగా షూటింగ్ పూర్తిచేసి ప్రకటించిన ఏప్రిల్ 5వతేదీకే రిలీజ్ చేయాలని ముందుకు కదులుతున్నారు. పక్కా ఆ తేదికి ప్రేక్షకుల ముందుకొచ్చేస్తుంది. ఇక పాన్ ఇండియా చిత్రం పుష్ప-2 కూడా సమ్మర్ బరిలోనే దిగే అవకాశం ఉంది. సంక్రాంతి రిలీజ్ అనుకుంటున్నారు గానీ వీలుపడదు. అప్పుడు ప్రత్యేకంగా కొన్ని సినిమాలు రిలీజ్ అవుతాయి. వీటితో పాటు అనువాద సినిమాలు ఎక్కువగానే ఉంటాయి. 'పుష్ప-2' పాన్ ఇండియా రిలీజ్ కాబట్టి పోటీలేని సమయాన్ని చూసుకుని రిలీజ్ చేయాలి. ఆ లెక్కలో సినిమా సమ్మర్ లోనే వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ -శంకర్ కాంబినేషన్ లో రూపొందుతున్న'గేమ్ ఛేంజర్' కూడా సమ్మర్ కే ఫిక్స్ అవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే షూటింగ్ క్లైమాక్స్ కి చేరింది. ఈ చిత్రం రిలీజ్ కూడా వేసవి అయితే అనుకూలంగా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారుట. ఇక సూపర్ స్టార్ మహేష్ 28వ చిత్రం కూడా సమ్మర్నే టార్గెట్ చేసినట్లు వినిపిస్తుంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా షూటింగ్ ఇదే ఏడాది పూర్తిచేయాలన్నది ముందు ప్లాన్. కానీ ఇప్పుడా ప్లాన్ మారినట్లు సమాచారం. షూటింగ్ పూర్తిచేయడానికే మరో ఆరునెలలు సమయం పడుతుందిట. ఆ లెక్కన పోస్ట్ ప్రొడక్షన్ పూర్తవ్వడానికి రెండు నెలలు తప్పనిసరి. ఈ నేపథ్యంలో ఈసినిమా కూడా వేసవిలోనే రిలీజ్ అవుతుందని ఊహాగానాలు వస్తున్నాయి.

# నాగ చైతన్య నెక్స్ట్ కోసం స్టార్ హీరోయిన్!



టాలీవుడ్ యంగ్ హీరో, అక్కినేని నాగ చైతన్య చివరిసారి గా కస్టడీ మూవీ లో కనిపించారు. ఈ చిత్రం ప్రేక్షకులని ఆకట్టుకోవడం లో విఫలం అయ్యింది. ఇప్పుడు నాగ చైతన్య ప్రేమమ్ మరియు సవ్యసాచి చిత్రాలను తెరకెక్కించిన డైరెక్టర్ చందూ మొండేటి తో మరోసారి చేతులు కలపనున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ చిత్రం లో హీరోయిన్ కోసం స్టార్ హీరోయిన్ అయిన కీర్తి సురేష్ ను తీసుకున్నట్లు తెలుస్తోంది. మహానటి చిత్రం లో నాగ చైతన్య, కీర్తి సురేష్ లు నటించారు. ఇప్పుడు ఒక పీరియడ్ రొమాంటిక్ డ్రామా కోసం వీరిద్దరూ కలసి పని చేయనున్నారు. కీర్తి సురేష్ చివరిసారిగా దసరా చిత్రంలో కనిపించింది. ఆమె తమిళ పొలిటికల్ డ్రామా మామన్నన్ రిలీజ్ కి రెడీ అవుతోంది. అంతేకాక మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న భోళా శంకర్‌లో కీర్తి సురేష్ చిరంజీవి కి సోదరిగా కూడా కనిపించనుంది.

# గుంటూరు కారం... మళ్లీ మొదటికి వచ్చిన కథ!



మహేష్ బాబు.. త్రివిక్రమ్ సినిమా ప్రకటించిన సమయం లో హీరోయిన్ గురించి పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అయితే సినిమా యొక్క పూజా కార్యక్రమాల సమయం లోనే సినిమా లో హీరోయిన్ గా పూజా హెగ్డే నటించబోతున్నట్లుగా పేర్కొన్నారు. ఆ తర్వాత సెకండ్ హీరోయిన్ రోల్ లో ఎవరు నటిస్తారు అనే చర్చ చాలా రోజులు జరిగింది. సెకండ్ హీరోయిన్ పాత్ర గురించి చాలా మంది చాలా రకాలుగా ప్రచారం చేశారు. చివర కు సెకండ్ హీరోయిన్ పాత్రకు గాను ట్రెండీ బ్యూటీ శ్రీ లీల ను ఎంపిక చేయడం జరిగింది. ఆ సమయంలో చాలా మంది శ్రీలీల కు ప్రస్తుతం ఉన్న క్రేజ్ నేపథ్యం లో ఎందుకు సెకండ్ హీరోయిన్ గా నటించేందుకు ఒప్పుకుందంటూ విమర్శలు చేశారు. మహేష్ బాబు కూడా అదే ఫీల్ అయ్యారేమో... అందుకే సెకండ్ హీరోయిన్ రోల్ కోసం తీసుకున్న శ్రీ లీల ను మొదటి హీరోయిన్ గా మార్చేశారు. పూజా హెగ్డే ను పక్కకు తప్పించారు అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ విషయమై అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇక హీరోయిన్ కథ మళ్లీ మొదటికి వచ్చింది. సెకండ్ హీరోయిన్ శ్రీలీల కాస్త ఫస్ట్ హీరోయిన్ అయ్యింది. కనుక సెకండ్ హీరోయిన్ ఎవరు అంటూ మళ్లీ చర్చ మొదలు అయ్యింది. ప్రధానంగా ఇద్దరు పేర్లు చిత్ర యూనిట్ సభ్యుల మధ్య నలుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. విరూపాక్ష సినిమా తో సక్సెస్ దక్కించుకున్న సంయుక్త మీనన్ మరియు ప్రభాస్.. మారుతి సినిమా లో నటిస్తున్న మాళవిక మోహనన్ లలో ఒకరు మహేష్ కు జోడీ గా సెకండ్ హీరోయిన్ గా గుంటూరు కారం సినిమా లో నటించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై క్లారిటీ రావాల్సి ఉంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/ 25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.